19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 2 నవంబరు 2025 పేజీలు 8



## 'మొంథా' తుపాను ఫైటర్స్‌కు సత్కారం

విపత్తుల సమయంలో విశేష సేవలకు ప్రభుత్వం ప్రశంసలు

సముద్ర తీరం, ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అనునిత్యం పర్యవేక్షణ

జిల్లా మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఆర్డీవో, నగర కమిషనర్ సేవలు అమోఘం

సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం

8 లో...





పంట పొలాల్లో నీటిని తొలిగించే ఏర్పాట్లు చేయాలి

పంట నష్ట నివేదికలను ప్రభుత్వానికి పంపిస్తాం

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా చర్యలు

దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ పనులు వేగవంతం

ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డిలతో కలిసి కలెక్టర్ రాజాబాబు పరిశీలన

## తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం

మార్కాపురం, కంభం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డిలతో కలసి శనివారం కంభం చెరువును సందర్శించి చెరువు అలుగు నుంచి పారుతున్న వరద నీటి ఉధృతిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్, బేస్తవారిపేట సమీపంలోని హైవేకు అనుకుని ఉన్న చీతిరాల కట్టువాను సందర్శించి కంభం చెరువు నుండి వస్తున్న



వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాలు, తుపాను వలన నష్టపోయిన వారందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. వర్షాభావం ఉండే ప్రకాశం జిల్లాలో ఇటీవలి వర్షాల వలన కంభం చెరువు, గుండ్లకమ్మ రిజర్వాయర్‌తో సహా ప్రధాన ఐదు రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండినట్లు

మిగతా 6లో

ఒంగోలు పాత మార్కెట్ సెంటర్‌లోని శ్రీకృష్ణుడి ఆలయంలో శనివారం రాత్రి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సతీమణి నాగసత్యలతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బల్లిపల్లి వద్ద ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు

ట్రిపుల్ ఐటి పక్కన కొండపై శివలింగం ఏర్పాటుకు కృషి

50 ఎకరాల్లో గోశాలకు ప్రణాళిక: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: బల్లిపల్లి ప్రాంతంలో ఆధ్యాత్మిక క్షేత్రం రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. శనివారం కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలం పక్కనే ఎత్తయిన కొండను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన భైరవకోన, మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి, నియోజకవర్గం సరిహద్దుల్లో మాలకొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాలు ఉన్నాయని అన్నారు. అదే రీతిలో ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మించే ప్రాంతం వద్ద ఉన్న ఎత్తైన కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్మాణం చేపట్టాలనే భక్తుల కోరిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపై శివలింగం ప్రతిష్టించి ఆధ్యాత్మిక క్షేత్రానికి రూపకల్పన చేస్తామన్నారు. పక్కనే 50 ఎకరాల స్థలంలో టీటీడీ సహకారంతో గోశాలను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అందు కోసం సిద్ధాంతులను పిలిపిస్తామని, ఇప్పటికే పనులు ప్రారంభించామని, అన్ని అనుకూలించి ఆ భగవంతుడి సంకల్పంతో వచ్చే శివరాత్రి నాటికి పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.శ్రీరామ్, మండల టీడీపి అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, టీడీపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, కుందురు తిరుపతిరెడ్డి ,పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, బారా ఇమామ్ పాల్గొన్నారు.



## ఆదుకుంటాం.. అండగా ఉంటాం

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

మార్టూరు, పర్చూరు మండలాల్లో పంటలు పరిశీలన

మార్టూరు పాఠశాలలో వంటగదిని ప్రారంభం

పర్చూరు, మేజర్‌న్యూస్: తుపాను ప్రభావానికి గురైన ప్రాంతాల్లో రైతులను పరామర్శిస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం మార్టూరు, పర్చూరు మండలాల్లో పర్యటించారు. తుపాను వల్ల దెబ్బతిన్న ఇళ్లు, పంటలు, రహదారులను పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పర్చూరు, నాగుల పాలెం, ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్ల, కోమర్నేనివారిపాలెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరద ముంపు గల కారణాలు అడవి తెలుసుకున్నారు. వరద కాలువల



పూడిక తీసి ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. నియోజకవర్గంలో వరి, పత్తి, మినుము, పెసర, మొక్కజొన్న, జూట్ పంటలకు నష్టం జరిగిందని పంట నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. తుపాను వల్ల పాడైన రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే సాంబన్న మరమత్తులకు ఆదేశించారు. బర్లీ పొగాకు రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి మిగిలి ఉన్న పొగాకును కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. మార్టూరులోని విజయనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ

మిగతా 6లో

# తుఫాను బాధితులకు టిడిపి నేతల సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న తుఫాను బాధితులను ఆదుకోవటానికి కర్లపాలెం మండల టిడిపి నాయకులు ముందుకు వచ్చారు. తక్షణ సాయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సహకారంతో అందజేసిన బియ్యం నిత్యవసర సరుకులను బాధితుల వద్దకు వెళ్లి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి మాట్లాడుతూ తుఫాను లాంటి విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సమీక్షలు చేసి అధికారులను పార్టీ నాయకులను బాధితుల వద్దకు పంపి వారిని ఆదుకున్నారని కొనియాడారు. అనంతరం చింతయపాలెం సొసైటీ అధ్యక్షుడు మద్దిబోయిన బుల్లయ్య మాట్లాడుతూ బాధితులకు



అవసరమైన నిత్యవసర సరుకులతో పాటు బియ్యం కూడా అందజేసి వారి అకౌంట్లోనే నగదును జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకే చెల్లిం దన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో ఉన్న బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నిత్యం పర్యవేక్షణ చేసి బాధితులను ఆదుకున్నారన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు నీటి సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ చింతయపాలెం గ్రామంలో తుఫాను బాధితులకు అందజేస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే వేగేసన నరేంద్రవర్మరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాషా, ఎంపీడీవో శ్రీనివాసరావు,వి ఆర్ ఓ సుభాని,పంచాయితీ కార్యదర్శి రాయుడు,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రి శ్రీను,టిడిపి నాయకులు సతీష్,ఎలుకా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు.శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ముందస్తు చర్యలను అన్ని గ్రామాల్లో అధికారులు సమిష్టిగా పనిచేయడం వల్లే మండలంలో తుఫాను నష్టం వాటిల్ల లేదన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ తుఫాను బాధితులను పునరావాస కేంద్రాలకు పంపడంలో పంచాయతీ సిబ్బంది చేసిన కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. వేమూరు మండలంలో అధికారులు చేసిన పనిని గుర్తించి జిల్లా కలెక్టర్ అభినందించా రని గుర్తు చేశారు. సమిష్టి కృషి ద్వారానే ఉన్నతాధికారుల అభినందనలు పొందగలిగామని తెలియజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోను సత్కరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడివోగా కోటేశ్వరరావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు మండల ప్రజా పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా మంచి కోటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఐలవరం గ్రామం గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కోటేశ్వరరావు పదోన్నతి పై వేమూరు డిప్యూటీ ఎంపీడీవో గా నియమితులయ్యారు.శనివారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి ఎంపీడీవో రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీల పూర్వభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది కోటేశ్వరరావుకు సాదర స్వాగతం పలికారు.

## పంటల బీమాను రద్దు చేసిన కూటమి ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రైతులకు అందవలసిన పంట బీమాను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయడం వల్లే రైతులకు తుఫాను నష్టం అందించడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము విమర్శించారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ మొంధా తుఫాను వల్ల రైతులకు పంటల మునిగిపోయి అపార నష్టం వాటిల్లిందన్నారు కూటమి ప్రభుత్వం రైతులకు పంటల ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన భీమా చెల్లించలేదని అందుమూలంగానే పంట నష్ట పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు చెల్లించాల్సిన బీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారని బీమా చెల్లించడం ద్వారా పంటలకు నష్టం వాటిల్లితే రైతులకు పరిహారం అందేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పంటల భీమా చెల్లించకపోవడం వల్లే పంట నష్ట పరిహారం అందించడం లేదన్నారు, తుఫాను కారణంగా పంటల నష్టపోయిన రైతాంగం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రైతులకు ప్రభుత్వ పరంగా పరిహారం అందించకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతు పక్షంగా పోరాటం చేస్తామని రాము హెచ్చరించారు.



## రోటరీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ శ్రీనివాసరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ లేవీ ప్రసాద్, ఊటికూరి రామకోటేశ్వరరావు, సంకా సుబ్రహ్మణ్యం, ఏఎంసి డైరెక్టర్ కురిచేటి వెంకట సుబ్బారావు పాల్గొని నివాళులర్పించడం జరిగినది.

## భక్తిశ్రద్ధలతో మల్లేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవస్థానం ట్రస్ట్ కొడాలి శంకర్రావు ఆధ్వర్యంలో శనివారం దేవాలయంలో లక్ష బిల్వార్చన మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.స్వామి వారి పూజలో రాచాబత్తుని మల్లేశ్వర రావు,రాచబత్తుని ఓం ప్రకాష్, రాచాబత్తుని నాగరాజు,రాచాబత్తుని రుద్ర పశుపతిరావు,రాచబత్తుని చిరంజీవి,రాచాబత్తుని షణ్ముఖ శంకర్,రాచా బత్తుని ధనప్రసాదు ల దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.పూజలను బ్రహ్మశ్రీ చావలి రాంబాబు, దండిభట్ల ఛాయానాధులు జరిపించారు. ఉదయం 9 గంటలకు ట్రస్ట్ కొడాలి శంకర రావు ఇంటి నుండి మారేడు దళములతో కొత రపు సత్యనారాయణ,కవుతరపు పార్థసారథి భజన భక్త సమాజం ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు చేసుకుంటూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం దేవాలయానికి విచ్చేసి బిల్వార్చన మహోత్సవంలో పాల్గొన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.ఈ కార్యక్రమాలను కొడాలి పానకాలరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు,పోలన వెంకటరమణ, తోటకూర శంకర్, గుత్తికొండ వెంకటరత్నం, రామనాథం కోటి వీరయ్య,వంగర నాగేశ్వర రావు,అక్కల నాగేశ్వరరావు,ఒగ్గి హనుమంతరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.

## స్మశాన వాటికలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన హిందూ స్మశాన వాటిక మరియు నాయుడుపల్లి కాలనీ వద్ద ఉన్న స్మశాన వాటికలలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ తర్లుపాడు మండల జనసేనపార్టీ కార్యక ర్తలుమార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాల యంలో డిఏఓ (జిల్లా పరిపాలనా అధికారి/డీఏ ఓగా పేర్కొనబడిన అధికారి రవీంద్ర రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.స్మశాన వాటికలలో చిల్లచెట్లు పెరిగిపోయాయని,వాటిని తొలగిం చాలని, అదేవిధంగా స్మశాన వాటికలకు ప్రహరీ గోడ, నడక బాట మరియు ఆర్చిని నిర్మించాలనివారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అంత్యక్రియలు నిర్వహించడానికి వీలుగాకనీస సౌకర్యాలులేక పోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిజనసేననాయకులు డిఏఓ రవీంద్రరెడ్డి,దృష్టికితీసుకువచ్చారు.ఈ కార్యక్ర మంలో కాపసంఘం మహిళ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి, టిడిపి నాయకులు ఎర్వ వెంకటరెడ్డి, జనసేన నాయకులు గంజారపల్లి మహేష్, గద్దం బాలరాజు, చీకటి శివకాశీ, షేక్ మాబు, వంశీ కృష్ణ, ముప్పా సురేష్ తదితరులు పాల్గొన్నారు. డిఏఓ రవీంద్ర రెడ్డి వారి వినతిని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జనసేన కార్యకర్తలు తెలిపారు.

## కోన ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



కర్లపాలెం, మేజర్ న్యూస్.మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయటాన్ని నిరసిస్తూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలంలో శనివారం సంతకాలను షాపు షాపుకు తిరిగి మాజీ డిప్యూటీ స్పీకర్,బాపట్ల వైసీపీ ఇంచార్జ్ కోన రఘుపతి నాయకులు కార్యకర్తలతో కలసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు డి.సీతారామిరెడ్డి, జయభరత్ రెడ్డి, అట్ల నాగేశ్వర్‌రెడ్డి,ఏడుకొండలు, ధనుంజయ్ రెడ్డి, అయ్యప్పరెడ్డి,అమీర్ బేగ్, పందరబోయిన సుబ్బారావు, బానుప్రసాద్, సాగర్, అక్కల శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, మండే విజయకుమార్, పి.వెంకట సురేష్,ఇమ్రాన్,తాతపూడి మనోహర్, శంషీర్,అట్ల హరిబాబురెడ్డి, రెడంకారెడ్డి, బెనర్జీ,రత్తయ్య తదితరులు పాల్గొన్నారు



## పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: పేదలసేవలో భాగంగా అద్దంకి మండలంలోని చక్రాయపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పౌజ్ పింఛన్ల విషయమై ఆరా తీశారు. మరో రెండు నెలల్లో కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసిల్దార్ శ్రీ చరణ్, విద్యుత్ ఈఈ మస్తాన్ రావు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## వృద్ధులకు పింఛన్ల పంపిణీ

కర్లపాలెం, మేజర్ న్యూస్.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మరాజు గారి ఆదేశానుసారం శనివారం తెల్లవారుజామున నుంచే కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు ఎంపీడీఓ అద్దురి శీనివాసరావు ,టీడీపీ ,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్ని ,గరిగంటి శ్రీనివాసరావు ,నీటి సంఘం ఉపాధ్యక్షులు నాగఅంజనేయులుతో కలసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను అందజేశారు.

## తొక్కిసలాట ఘటనపై అప్పిసెట్టి దిగ్భ్రాంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటనపై అప్పిసెట్టి దిగ్భ్రాంతి చెందారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం వెంటనే చేయాలన్నారు. తొక్కిసలాట ఘటన కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఆ కుటుంబాలకు ఎన్‌డిఏ కూటమి అండగా ఉంటుందని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు.

# వైభవంగా కనకదుర్గ భవాని అమ్మవారి కలశ ప్రతిష్ట



చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణంలో శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు వెలసియున్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి (కలశ ప్రతిష్ట)మహోత్సవం ఆలయ అర్చకులు సోమరాజు పల్లి కోటేశ్వర శర్మ,, రాఘవేంద్ర శర్మ పరివేక్షణలో ఉదయం 6గంటలకు బస్టాండ్ సెంటర్ వేణు గోపాలస్వామి దేవస్థానంలో అమ్మవారికి మంగళ స్నానం చేపించి ఊరేగింపుగా వచ్చి శ్రీసాక్షి రామ లింగేశ్వరస్వామి దేవస్థానంలో మండపారాధన, అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన పూజా కార్యక్రమములు అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం భవాని స్వాములకు సర్వ దీక్ష మాలలు ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమం జరిగింది. ఉభయదాతలు మేదగం మల్లికార్జునరెడ్డి, సుజాత దంపతులు పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. భవాని మాల ధరించవలిసిన స్వాములు ఈనెల 5వ తేదీ వరకు మాల దారణ తీసుకోవచ్చు అని గురుభవాని సూది వెంకట్రావు తెలిపారు. ఈకార్యక్ర మంలో భవాని గురు స్వాములు సూది వెంకట్రావు, మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, కొడిమేల సుబ్రహ్మణ్యం, గంగ్గిరెడ్డి సుందర్ రామిరెడ్డి, తుమ్మల సుబ్బారావు, సైకం శేషారెడ్డి, గోరంట్ల రామలింగం, బొందాల పాటి యలమంద, భవాని స్వాములు సర్వదీక్ష మాలలు ధరించిన స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోస పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహం గా కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు నెలసరి పెన్షన్ అందుకొని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది శనివారం ఉదయం నుంచే చురుగ్గా పని ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేశారు. పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల సక్రమ అమలుతో ప్రజలకు సహాయం చేరుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దబొమ్మలాపురంలోరాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్ర మంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేసిన టీడీపీ నాయకులు అమ్మిరెడ్డి మల్లారెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయం అధికారులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రావిక్రింది నరసింహారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యక్కలి యోగి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనా అంశంపై రైజ్‌లో అవగాహన సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు శనివారం విద్యార్థులకు అవినీతి నిర్మూలనా అంశంపై అవగాహన సదస్సును విజిలెన్సు అధికారులు, కళాశాల ఎన్ఎస్ఎస్ వారు సంయుక్తముగా ఏర్పాటు చేసినట్లు కళాశాల కరెస్పా ఒడెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి విజిలెన్సు అధికారులు ఎన్ఎస్ఎస్ అపర్ణ, ఎస్సై రవిబాబు, అధికారుల బృందంతో కళాశాలకు విచ్చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విద్యార్థులకు అవి నీతిని ఎలా ఎదుర్కోవాలి, వాటిని ఎలా గుర్తించాలి, అవినీతిని ప్రోత్సహించ కుండా ఎలా చర్యలు తీసుకోవాలి, ఆ ప్రక్రియలో అందరు ఎలా కలసికట్టుగా వ్యవరించాలి, లాంటి పలు అంశాలపై వివరణ ఇస్తూ, విద్యార్థులు అడిగిన పలు సందేహా లకు వివరణ ఇస్తూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిచారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చటానికి రైజ్ కళాశాలను ఎంచు కొని విద్యార్థులకు మంచి మార్గము ఎంచుకొనే విధముగా కృషిచేసి నందులకు గాను రైజ్ కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక అధికారులను అభినందిం చారు. కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించ డానికి రైజ్ కళాశాల మేనేజ్మెంట్ ఎల్లప్పుడూ ముందుకు వస్తుందని, ఈలాంటి కార్యక్రమాలు వలన విద్యార్థులు సంగంలో విలువలతో వ్యవరిం చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియచేశారు.

## పింఛన్ల పంపిణీలో టిడిపి నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: వృద్ధులు విక లాంగులకు అండగా ఉండడం కోసం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయ కులు బాచిన చౌదరిబాబు అన్నారు. మండల కేంద్రము పంగులూరులోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను సేవలకు సీఎం చంద్రబాబుతో గుర్తింపు

### విశిష్ట సేవలందించిన ఇద్దరికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



పర్చూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ సమయంలో ప్రజల రక్షణ, సహాయ చర్యల్లో విశేష సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గుర్తింపు అందించింది. పర్చూరు పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌రావు, నూతనపాడు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ గోపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవా ర్డులు అందించారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రశంసలు అందుకున్న ఇద్దరు అధికారులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు. తుఫాన్ సమయంలో గ్రామాలలో నెలకొన్న అత్య వసర పరిస్థితుల్లో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అవసరమైన సమాచారం సమయా నికి ఉన్నతాధికారులకు చేరవేయడం, సహాయక చర్యలను త్వరితగతిన అమలు చేయడంలో ఈ ఇద్దరూ చూపిన కృషి రాష్ట్ర ప్రభుత్వం అభినందిం చిందన్నారు. పంచాయతీ స్థాయి నుండి గ్రామ సచివాలయస్థాయికి వరకు అన్ని శాఖల అధికా రులు ప్రజలకు అండగా నిలిచి, తుఫాను ప్రభా వాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అవార్డులు అందు కున్న సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో ఇలాంటి ఉదాహరణలు అందరికీ ప్రేరణగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ అవార్డులు పర్చూరు నియోజక వర్గంలో ప్రతి ఒక్క అధికారికి గుర్తింపు తీసుకొచ్చినట్లు భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



## చితిరాల కత్తువాను పరిశీలించిన కలెక్టర్

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన మొంధ తుఫాను వలన కంభం చెరువు నిండి అలుగు పారడం వలన సోమవారి పేట పొలాలు నీట మునిగి చితిరాల కత్తువా పొంగిపొర్లడంతో జిల్లా కలెక్టర్ రాజబాబు అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. బేస్తవారిపేట సమీపంలోని హైవేకు అనుకుని ఉన్న చీతిరాల కట్టువాని సందర్శించి కంభం చెరువు నుండి వస్తున్న వరద ఉధృతిని పరిశీలించి అధికారుల నుండి వివరాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు. తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, ఇరిగేషన్ ఎస్.వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా నగదు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా నగదు పంపిణీ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ లబ్ధిదారులకు నేరుగా పింఛన్ల నగదు అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.పింఛన్ల పంపిణీ కార్యక్రమం పథకం ద్వారా నిర్దేశిత లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోన్నతికి మద్దతుగా నిలిచేందుకు ఈకార్యక్రమం కీలకంగా భావించ బడుతుందన్నారు. బొట్ల గూడూరులో జరిగిన ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధానకార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పాల్గొని పింఛన్ నగదు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వై. రహీముల్లా, పట్టణ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కటకం శివప్రసాదరావు, విఆర్ఓ సరస్వతి పాల్గొన్నారు.

## అందరివాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక కనిగిరి మున్సిపాలిటీలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న బిసి నాయకులు సీమలదిన్నె యెంగయ్య అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ కనిగిరి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యర్రజాల బాల నారాయణ, ఎన్‌టిపిసి రిటైర్డ్ ఉద్యోగి జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, రాజ్యాంగాన్ని రక్షించుకొని ప్రజల హక్కులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపబత్తిన నారయ్య అన్నారు. ప్రతినెల ఒకటో తేదీ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి చదలవాడ బాల గురవయ్య ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో మాల జేఏసీ జిల్లా నాయకులు కలవకూరి శాంతరాజు నియోజకవర్గ మాల జేఏసీ నాయ కులు కొటికల బాలబాదుర్ల, జొన్నలగడ్డ ధర్మేందర్, రిటైర్డ్ పోస్టుమాస్టర్ కుదారి కొండయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా 1వ తేదీన పెన్షన్ పంపిణి కార్యక్రమంను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 3వ వార్డులో పెన్షన్లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు.పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, బూత్ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా (బుజ్జి ),సచివాలయం సిబ్బంది అనూష తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పొలాలలో నీటిని తొలిగించుటకు వెంటనే చర్యలు: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల





మొంతా తుఫాన్ ప్రభావంతో పొలాల లో నిలిచిన నీటి వెంటనే తొలిగించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శనివారం చిన్న గంజాం మండలం, కడవకుదురు,గొనసపూడి గ్రామాల సమీపంలో మొం తా తుఫాన్ ప్రభావంతో నీటి మునిగిన వరి పొలాలను,కొమ్మూరు, రొంపేరు కాల్వను చీరాల రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ నాయుడు తో కలసి పరిశీలించారు.ముందుగా కడవకుదురు గ్రామం సమీపాన నీటి లో మునిగి పోయిన వరి పొలాలను పరిశీలించారు.5896 ఎకరాలు వరి నీటి లోమునిగిందని, గత 5 రోజు అయిన నీరు తగ్గలేదని మండల వ్యవసాయ అధికారిణి కలెక్టర్ కు వివరించారు. మూడు రోజులు తర్వాత కూడా నీరు తగ్గకుంటే ఆ వరి పొలాలని నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ అధికారిణి కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా ఆలోచించి తమ పొలాలలో నిలిచిన నీటి తొలిగించుటకు అధికారులకు సహకరిం చాలని చూచించారు. పొలాలలో నిలిచిన నీటిని మోటార్స్ ద్వారా తొలిగిస్తున్నామని రైతులకు చూచించారు..పొలాలలో నిలిచిన నీటి ఏవిదంగా తొలగించాలన్న ప్రణాళికలు తయారు చేయాలని, డ్రోన్స్ ను ఉపయోగించి ఎక్కడ నీటిని తొలగించే అవకాశం ఉంటే వెంటనే అక్కడ నుండి నీటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారుల ను ఆదేశించారు. రొంపేరు, కొమ్మూరు కాల్వల ద్వారా ప్రవహించే నీటి ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, తహశీల్దార్, యం పి డి ఓ మండల స్థాయి అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో బాపట్ల ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం అండగా ఉంటుందని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎస్పీ ఉమామహేశ్వర్ సారథ్యంలో అధికారులు ఎంతో సమయస్ఫూర్తి తో వ్యవహరించి సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. తుఫానుతో తల్లడిల్లిపోయిన ప్రజానీకానికి కొండంత ధైర్యాన్ని ఇస్తూ కలెక్టర్ అనేక రాత్రులు జాగారం చేసి ఆదుకున్న సందర్భాలు కలెక్టర్ సమర్థతకు నిలువుటద్దంగా నిలిచాయని నరేంద్ర వర్మ అన్నారు.

ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎన్నో ఇబ్బందులకు గురయ్యి తీర ప్రాంత గ్రామాల ప్రజలకు జిల్లా అధికారులు ఇచ్చిన భరోసాతో తుఫాను ముంపు నుండి బయటపడ్డారని తెలిపారు. బాపట్ల జిల్లా లో తుఫాను బీభత్సాన్ని ఎదుర్కొని నిలబడిన తీరు సీఎం చంద్రబాబునాయుడు ప్రశంసించేలా చేశాయని ఎమ్మెల్యే తెలిపారు .పంట పొలాలు, ఉద్యాన పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనిది కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యమని అన్నారు.







## కార్తీక మాస ఏకాదశి ప్రత్యేక పూజలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇసుగుపల్లి లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కార్తీకమాసాము ఏకాదశి శనివారం స్వామివారి అమ్మవారి అయ్యవారి దర్శనము ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి శుభము అమ్మవారి అయ్యవారి దర్శనము చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. దేవాలయంలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో దివి వెంకట అప్పలాచార్యులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి ప్రజలు మనలను పొందుకున్నారు. ప్రతి భక్తుడు దేవాలయంలో చక్కటి వాతావరణం ఉంటుందని ఆవరణలో అడుగుపెట్టగానే మనసంతా ప్రశాంతంగా ఉంటుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈవో దివి వెంకటా అప్పలచార్యులు మాట్లాడుతూ దేవాలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు తమ పూజలు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ దేవాలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారి కొరకు ప్రత్యేక పూజలు చేస్తున్నామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొమ్మూరు శివరామకృష్ణ ప్రసాద్, కొమ్మూరు పవన్ కుమార్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ ఎం.సుచిత్రకు రాష్ట్రస్థాయి గౌరవం



రేపల్లె, మేజర్‌న్యూస్: సైక్లోన్ మోంతా సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన సి డి పి ఓ సుచిత్రను శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రేపల్లె ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎం. సుచిత్ర తుపాను సమయంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్న పిల్లల భద్రత కోసం చూపిన అంకితభావం, సమన్వయం నాయకత్వానికి గాను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు.సైక్లోన్ మోంతా తీవ్రంగా ప్రభావం చూపిన రోజున 15 మంది గర్భిణీలు 18 మంది బాలింతలు పునరావస్థ కేంద్రాలకు రాము అని నిరాకరించినా రెండు గంటలపాటు వర్షంలో తడుస్తూ తగిన వాహనాలు ఏర్పాటు చేసి తమ సొంత వాహనంలో కూడా తీసుకెళ్లి రక్షణ గృహాలలో సురక్షితంగా చేర్చారు.ఇదే సమయంలో 7 రోజులలో డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలందరినీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేర్పించి అవసరమైన వైద్య చర్యలు తీసుకునేలా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఎం. సుచిత్ర మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మాత్రమే కాదు మొత్తం ఐసిడిఎస్ బృందానికి లభించిన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ విభాగం అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ ప్రాజెక్టుల సిబ్బంది పాల్గొన్నారు.



## 125 మంది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్:మండలంలోని చక్రాయపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల సైకిళ్లు పంపిణీ హామీ మేరకు విడతల వారీగా పంపిణీ కార్యక్రమం కొనసాగింపు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చక్రాయపాలెం



జెడ్పీ హై స్కూల్ లో 125 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 3650 సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



## సీఎం చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ సమయంలో ప్రజల రక్షణ,సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొని అధికారులను అప్రమత్తం చేస్తూ సేవలందించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరీ మాలకొండయ్య ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు శనివారం అమరావతి సచివాలయంలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందుకున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోవడం సంతోషం గా ఉందని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర్ చీరాల నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధికారుల సేవలతోనే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు.



## అమరేశ్వర మహోత్సవంలో ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరాట్ నగర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో దాతలు బొగ్గవరపు సాయి బ్రహ్మం, వినోద్ బ్రహ్మముల సహకారంతో నూతనంగా ప్రతిష్టించబడిన శ్రీ కామాక్షి సమేత అమరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్స వంలో శనివారం పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామూరు ప్రజల ఆధ్యాత్మిక జీవితానికి ఇది ఓ కొత్త అధ్యాయం అని తెలిపారు. దేవస్థాన నిర్వాహ కులు ఆకుపాటి వెంకటేష్‌కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 29వ వార్డు నాయుడు పాఠశాల వద్ద శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశా రు. సందర్భంగా అవ్వతాతలను వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చాపా సోమయ్య,నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్ర య,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి,యం.ఎస్. షేషు,వార్డు ప్రెసిడెంట్లు పులి శ్రీనివాసరావు,చాప ప్రశాంత్,కూచిపూడి శ్యాంసుం దర్, శీలం శ్రీనివాసరావు , షేక్ షాకా, వినోద్, రమేష్, రాంబాబు, ప్రసాద్,కారుమూరి అంజనేష్, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో కురిశిని వర్షాలకు నీరు నిల్వవుంది దీనివల్ల క్రిములు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినో ద్ కుమార్ శనివారం ఒక ప్రకటంలో పేర్కొన్నారు. జిల్లాలో తరుచుగా వర్షాలు కురుస్తున్నాయని, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువుగా ఉందన్నారు. ప్రజలు కొన్ని ముఖ్య మైన జాగ్రత్తలు పాటించడం వల్ల సీజనల్ వ్యాధుల బారీ నుండి రక్షిచుకోవచ్చునని తెలిపారు.



## ఉత్తమ అధికారిగా రంగారావు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన తుఫాన్ కి చేసిన సేవకి గుర్తింపు పొందారు.విధ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను బాపట్ల మోటారు వాహనాల తనిఖీ అధికారి రంగారావుకు ఉత్తమ అధికారి అవార్డు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ పనులు

# యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి: కలెక్టర్



కంభం మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ వలన నష్టపోయిన పంట వివరాలను అంచనా వేయడంతో పాటు దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అధికారులను ఆదేశించారు. శనివారం కంభంలోని వెలుగొండ ప్రాజెక్టు అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు, స్థానిక శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తో కలసి గిద్దలూరు నియోజక వర్గంలో తుఫాన్ నేపథ్యంలో దెబ్బతిన్న పంట అంచనాలు తయారు చేయడం పై, దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ వలన నష్ట పోయిన పంటను ఎన్యూమరేట్ చేయడంలో ఎలాంటి పొరపాట్లుకు తావివ్వకుండా పటిష్టంగా చేపట్టాలన్నారు. అలాగే నియోజక వర్గం పరిధిలో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. నష్టం అంచనాలను పూర్తి స్థాయిలో సమగ్రంగా నివేదించాలని సూచించారు. అలాగే దెబ్బతిన్న ఇరిగేషన్ కెనాల్స్, చెరువులకు సంబంధించి నష్టం అంచనాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులను ఆదేశిం చారు. తుఫాన్ నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి సారధ్యంలో సహాయక చర్యలు చేపట్టడంలో అన్నీ శాఖల అధికారులు, వారి సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నియోజక వర్గంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి, ఇరిగేషన్, ప్రాజెక్ట్స్ ఎస్‌ఈ లు వరలక్ష్మి, అబూత్‌ఆలి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ లు శ్రీ బాల శంకర రావు, రవి నాయక్, అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, డీపీఓ వెంకటేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి-సంక్షేమంతో సుపరిపాలన

### మార్టూరులో పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు,మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శనివారం మార్టూరు మండలం విజయనగర్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పేదల సేవలో కార్యక్రమాల భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవనోపాధి దృష్ట్యా సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసిందన్నారు.అర్హులందరికీ పెన్షన్ అందేలా పంచాయతీ స్థాయిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. కొత్త అర్హుల వివరాలను పరిగణనలోకి తీసుకుని త్వరలో పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల చెంతకే సంక్షేమాన్ని చేర్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ నాయక్, ఈవో శ్రీనివాసరావు,నాయకులు ఆదినారాయణ జనార్ధన్ రజాక్, ఫరూక్, వెంకటేశ్వర్లు, బుడే, పలువురు అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగా, చదరంగం పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న (అండర్-17, కేటగిరీ) పి.వీరాంజనేయులు, పి.చరణ్, ఎం.స్వాతి (యోగా), వంశీ మాధవ్, నిశాంత్ (చెస్) (10వ తరగతి), అండర్ -14 విభగంలో ఎ.గణేష్, యం. శివకాశి, కె. కృష్ణవేణి బాయి, జి.అభినయ శ్రీ, కె.లావణ్య (యోగా), రిహాన్ బేగ్ (చెస్) (8వ తరగతి) అను 11 మంది బాల, బాలికలు 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్' వారి ఆధ్వర్యంలో మార్కాపుర్ డివిజన్ స్థాయి యోగా, చదరంగం పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈఎంపిక కార్యక్రమం గత నెల 31వ తేదీన (డివిజన్ లెవెల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ మార్కాపురం క్రీడా ప్రాంగణం నందు యోగా, చెస్ కమిటీ వారి పర్యవేక్షణలో ఎంపిక చేశారు. జిల్లా స్థాయి వేదిక జిల్లా స్థాయి యోగా, చదరంగం చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 2 తేదీన ఒంగోలు గద్దలగుంట ఓరియంటల్ స్కూల్ నందు జరుగుచున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు.

**అభినందన వెల్లువ**

ఈ కార్యక్రమంలో ఒకే పాఠశాల నుండి యోగాకు 8 మంది , ఇద్దరు చెస్ నందు ఎంపిక కావటం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, పాఠశాల హెచ్.ఎం - పి. శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ , హెచ్. రామా నాయక్ , జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, షేక్ .రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రామా దేవి , కె.ప్రసాద్ (ఆర్ట్), ఎం.అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి. సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌ను, షేక్.ఆయూబ్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.








# అన్నదాతలు ఆధైర్యపడొద్దు

### తుపానుకు నష్టపోయిన రైతులకు అండగా ప్రభుత్వం

### దెబ్బతిన్న రోడ్లు, పంటలను ఎరిక్షన్‌తో కలిసి పరిశీలించిన కలెక్టర్ పి.రాజాబాబు

దోర్నాల, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్ కారణంగా పంట నష్ట పోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు దోర్నాల మండలంలో విస్తృతంగా పర్యటించి దెబ్బతిన్న రోడ్లను, పంటలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ దోర్నాల మండలం, గంటవానిపల్లె సమీపంలో తీగలేరు వాగు పై దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ బ్రిడ్జి పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి రాకపోకలకు అనువుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం కటికానిపల్లె గ్రామాన్ని సందర్శించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. పోవడానికి వీలులేని దెబ్బతిన్న పంట పొలాలను డ్రోన్ సహాయం పరిశీలించారు. వరదల కారణంగా పంట పొలాల్లో వచ్చిన రాళ్ల, ఇసుక మేటను సత్వరం తొలగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్, రైతుల తో కూడా మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, గత వారం రోజులుగా తుఫాన్ కారణంగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడం జరిగిందన్నారు. దీని కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో చాలా వరకు పంట దెబ్బతినడం జరిగిందన్నారు. వెలుగొండి ప్రాజెక్టు ఫీడర్ కెనాల్స్ కారణంగా దోర్నాల మండలంలోని చాలా గ్రామాల్లోని పంట పొలాల్లోకి రాళ్ళు, ఇసుక మేట వేసి పంటల దెబ్బతినడం జరిగిందన్నారు. ఈరోజు దెబ్బతిన్న రోడ్లను, పంటపొలాలను పరిశీలించడం జరిగిందని, సత్వరమే రాళ్ళు, ఇసుక మేట తొలగించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు పంట నష్టం జరిగిందో పూర్తి స్థాయిలో అంచనా వేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి, ఇరిగేషన్, ప్రాజెక్ట్స్ ఎస్‌ఈలు వరలక్ష్మి అబూత్‌ఆలి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ఎరిక్షన్ బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు గొట్టిపాటి లక్ష్మీ ఆర్థిక సాయం

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల కష్టానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచి ఆదుకుంటున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి మండలం, టౌన్ పరిధిలోని పునరావాస కేంద్రాల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్ళే తుఫాను బాధితులు అయిన 57 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేలు నగదు, 25 కేజీల బియ్యం,లీటర్ నూనె, కిలో కందిపప్పు, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, కిలో పంచదార దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మండల ఎం.ఆర్.ఓ శ్రవణ్ కుమార్ గారు, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాధాకృష్ణ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, శోభరాణి, కౌన్సిలర్లు, నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com





## తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జిల్లా బిజెపి నాయకులు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మునగపాడు, సిద్ధవరం, నాగరాజుకుంట తదితర గ్రామాలలో మెంథా తుఫాన్ ప్రభావంతో నీటమునిగి తీవ్రంగా నష్టపోయిన పంటపొలాలను, నీట మునిగిన కూరగాయల సాగు,మిరప, పత్తి,వేరుశనగ, బొబ్బర్లు, తదితర పంటలను శనివారం బిజెపి రాష్ట్ర కన్వీనర్ నిడమనూరి కళ్యాణ చక్రవర్తి,బిజెపి జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి లు పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలు,నష్టపోయిన రైతుల ఆదుకొనేందుకు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాకినేని అమరసింహ, కొనకనమిట్ల మండల బిజెపి అధ్యక్షులు కె శ్రీనివాసులు, బిజెపి పొదిలి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి,సుబ్బారెడ్డి, షేక్ రఫీ, బిజెపి నాయకులు కార్యకర్తలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. అధికారులంద రూ సమన్వయంతో సమర్థంగా పనిచేయటం వలన ప్రాణనష్టాన్ని నివారించగలిగామని వెల్లడించారు. శాసనసభ్యులు అశోక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో పంటలతో పాటు రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయని, ఇళ్ళు కూడా కూలాయని చెప్పారు. ఆసియాలోనే రెండో అతిపెద్దదైన కంభం చెరువును కూడా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే ఇక్కడ బోట్ పర్యాటకం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట అంచనాలను వేగవంతం చేయాలి



మొంథా తుఫాన్ ప్రభావంతో పొలాల్లో నిలిచిన నీటి వెంటనే తొలిగించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి సందర్శించి దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. అనంతరం వేములకోట, మార్కాపురం చెరువులను పరిశీలించి పరిస్థితులను పరిశీలించారు. శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ఎలాంటి విపత్తునైనా సమర్థంగా ఎదుర్కోవచ్చని అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి.రాజాబాబు, నియోజకవర్గ అధికారులతో సమావేశమై మొంథా తుపాను నేపథ్యంలో దెబ్బతిన్న పంటల పరిస్థితి, రోడ్ల పునరుద్ధరణ పనుల పురోగతిపై, నష్టం అంచనాల నివేదిక రూపొందించడంపై శాఖల వారీగా సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఇరిగేషన్, ప్రాజెక్ట్స్ ఎస్ఈలు వరలక్ష్మి, అబూత్‌ఆలి, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ ఎస్ఈలు బాల శంకర రావు, రవి నాయక్, అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, డీపీఓ వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### ఒంగోలులో పోలీసులు క్యాండిల్ ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కర్నూల్ రోడ్ కూడలి వద్ద ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు బ్యాండ్ షో కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు వైవిధ్య వాయిద్యాలతో దేశభక్తి గేయాలు, పోలీస్ గీతాలు ఆలపిస్తూ ప్రజలను ఆకట్టుకున్న పోలీసు బ్యాండ్ షో అనంతరం పోలీసులు ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద అమరవీరుల మహోన్నతమైన త్యాగాలు స్మరించుకుంటూ అద్భుతమైన బ్యాండ్ షో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు వాయిద్య బృందం పోలీసు శౌర్యాలకు సంబంధించి జాతీయ గీతాలాపన, దేశభక్తి గీతాలు వాయించి చూపరులనుఅక్కడకు విచ్చేసిన ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ సీఐ లు నాగరాజు, శ్రీనివాసులు, విజయకృష్ణ,ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన పోలీస్ కార్యాలయ నూతన భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హనుమంతుని పాడులో నిర్మిస్తున్న నూతన కార్యాలయ సముదాయ భవనాల పనులను డీఎస్పీ సాయి ఈశ్వరయశ్వంత్‌తో కలసి పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మిగిలిన చిన్న చిన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. త్వరలో ప్రజలకు నూతన కార్యాలయం నుంచి సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి గంటా శ్రీనివాసులు బెంగళూరు గాయం కోటపాటి రమేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కత్తి తిరుపాలు దారా నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అమరజీవి, దేవులపల్లి కృష్ణశాస్త్రిల జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శ్రీపొట్టి శ్రీరాములు, శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిల జయంతులు ప్రకాశం జిల్లాకేంద్ర గ్రంథాలయం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ సంపూర్ణ కాళహస్తి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసం గౌరవాధ్యక్షులు తేళ్ల అరుణ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రుల అభివృద్ధి జరుగుతుందంటే అది శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మే కారణమని ఆయన రుణం తీర్చుకోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బంతికట్ల నాగేశ్వరరెడ్డి, చల్లానాగేశ్వరమ్మ, నాగలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది టీ.గోవిందమ్మ,లక్ష్మీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రెండవ సచివాలయ పరిధిలో పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలోని ఎన్జీవో కాలనీ వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శనివారం టిడిపి నాయకులు పంపిణీ చేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, యూనిట్ ఇంచార్జిలు ఎండి గౌస్, ముల్లా రబ్బానీ,వార్డు అధ్యక్షుడు షేక్ రహ్మాన్, టీడీపీ వార్డు సభ్యులు షేక్ ఖాదర్ బాషా, షేక్ జిలానీ, సచివాలయం సిబ్బంది గురజాల.యోహాను, ఏఎన్ఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో శివునికి ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభు కావలసిన ప్రపంచంలోనే శిలా శ్రీ చక్రం పైన రాక్షసభక్తులు నిర్మించిన ఏకైక శివాలయం శ్రీ భ్రమరాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయం. ఈ ఆలయంలో కార్తీకమాసంలో భక్తులు తమ సమస్యల మీద తమ కోరికలు తీరుతాయన్న ప్రగాఢ విశ్వసంతో భక్తుశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రావణమాసంలో ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఓం నమశ్శివాయ హర హర మహాదేవ అంటూ శివనామస్మరణతో ఆలయమంతా మార్మోగే విధంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు దేవస్థానం సిబ్బంది అర్చకులు అన్ని విధాలుగా సహకరించారు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## ఆదుకుంటాం.. అండగా ఉంటాం



**మొదటి పేజీ తరువాయి** సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో ముచ్చటించారు. కొత్తగా ఏర్పాటుచేసిన వంటగదిని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురికి అత్యవసర వైద్యానికి పలువురు లబ్ధిదారులకు ఎల్‌ఓసీలను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

# దేవరాజుగట్టులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శనివారం దేవరాజుగట్టు ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సామాజిక సేవా దృక్పథాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, విద్యార్థుల్లో సేవా భావం, బాధ్యత, ఐక్యత వంటి విలువలను నాటే లక్ష్యంతో ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా షేక్ అబ్దుల్ రసూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ హైస్కూల్, దేవరాజుగట్టు, వి. సాంబశివయ్య సబ్ ఇన్స్పెక్టర్, పెదరావీడు, మెట్టు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్, దేవరాజుగట్టు, వి.సంధ్య పంచాయతీ కార్యదర్శి, దేవరాజుగట్ట పాల్గొని విద్యార్థులను




అభినందించారు. కార్యక్రమాన్ని పి.వి.అనిల్‌కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, కిట్స్ సమన్వయపరచగా, అతిథులు తమ ప్రసంగాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. సమాజం పట్ల సేవా తత్వం కలిగిన 'యువతే నిజమైన దేశభవిష్యత్తు' అని వారు పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణ, ప్రజల అవగాహనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శిబిరం ప్రారంభ దినాన విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించి సమాజ సేవకు నాంది పలికారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహ భరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా కిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా విద్యార్థులు పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా జీవన విలువలను నేర్చుకుంటారు. సేవే పరమ ధర్మమనే భావనను ఆచరణలో చూపడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పంచాయతీ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మొర్రి పిచ్చయ్యకు సర్దార్ వల్లభాయ్ పటేల్ మెమోరియల్ అవార్డు-2025




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ గుర్తింపు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన మనం ఫౌండేషన్ వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ మెమోరియల్ అవార్డు-2025ను శుక్రవారం ఆన్లైన్ ద్వారా మనం సంస్థ అధ్యక్షులు లాయర్ చక్రవర్తి అందజేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ పిచ్చయ్య గత 10 సంవత్సరాల నుంచి పాఠశాల విద్యార్థులల్లో దేశభక్తిని, దేశ సమైక్యత తదితర విషయాలను అవగాహన సదస్సుల ద్వారా పెంపొందిస్తున్నారు. అంతేకాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేశామన్నారు. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తనకు రావడం ఆనందాన్ని కలిగించిందని, ఈ అవార్డును ప్రధానం చేసిన లాయర్ చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, మిత్రులు పిచ్చయ్య ను అభినందించారు .

## సీపీ బ్రౌన్ సేవలు ఆదర్శనీయం



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: సీపీ బ్రౌన్ సేవలు ఆదర్శనీయమని, ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నవంబర్ 10 తేదీన నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని ఐఎస్ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ, 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ శ్రీశ్రీ కళావేదిక, ఆ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1825 ప్రాంతాల్లో దాదాపు అంధకారం కప్పివేయబడివున్న తెలుగుకు వెలుగులు నింపి, నేటి వైభవానికి కారణభూతుడైనవాడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్. తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు, బ్రౌన్ డిక్షనరీ ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తున్నామని, విదేశీయుడు అయినప్పటికీ తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాషా సేవకే వెచ్చించిన సీపీ బ్రౌన్ గురించి నేటి తరానికి తెలియజేయాలని తెలిపారు.

## సచివాలయాలను ఎంపిడివో ఆకస్మిక తనిఖీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాలను ఎంపీడీవో వి.సంజీవరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సిబ్బంది క్రమశిక్షణగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజా సేవల నిర్వహణను సమీక్షించారు. సిబ్బంది 100 శాతం హాజరు ఉండేలా చూడాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని ఎంపీడీవో హెచ్చరించారు. గ్రామ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి అని ఆదేశించారు. శుభ్రత ఉంటేనే ఆరోగ్యం ఉంటుంది, అందుకే ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలి అని ఆయన పేర్కొన్నారు. పంట నష్టాల అంచనా వేయడంలో పారదర్శకత ఉండాలని, చిన్న రైతు కూడా నష్టపోకుండా చూడాలని ఆయన సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో తుపాన్ కారణంగా దెబ్బతిన్న మంచినీటి పైపు లైన్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. సచివాలయ రిజిస్టర్లు, ఫైళ్లను పరిశీలించిన ఎంపీడీవో, రికార్డుల నిర్వహణ పట్ల సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజా సేవల్లో నిర్లక్ష్యం కనబరిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో నిబద్ధత, పారదర్శకత ఉండాలి. సచివాలయం ప్రభుత్వం ప్రతిబింబం కాబట్టి దానిని చక్కగా నిర్వహించాలి అని ఎంపీడీవో వి.సంజీవరావు తెలిపారు. దగ్గరుండి గ్రామంలో శానిటేషన్ చేపించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఆత్మనాయుడు, అంజిరెడ్డి పాల్గొన్నారు.



## వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లకు పోలీసుశాఖ నోటీసులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సోషల్ మీడియాలో బాధ్యత లేకుండా వ్యవహరించే అడ్మిన్‌లపై పుల్లలచెరువు పోలీసులు ఉక్కుపాదం మోపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ ఆదేశాల మేరకు శనివారం ఎస్ఐ ఎల్. సంపత్‌కుమార్ మండలంలోని వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లకు నోటీసులు జారీ చేశారు. ఎస్ఐ సంపత్ కుమార్ హెచ్చరిస్తూ వాట్సాప్ గ్రూపులల్లో తప్పుడు సమాచారం, మతవిద్వేషపూరిత వ్యాఖ్యలు, రాజకీయ ప్రేరేపణలు లేదా సమాజంలో కలహాలను రేపే పోస్టులు పంపిస్తే దానికి పూర్తి బాధ్యత అడ్మిన్ దే అని ఆయన హెచ్చరించారు. ప్రత్యక్షంగా కూడా అడ్మిన్లు చట్టపరమైన చర్యలకు లోనవుతారు అని స్పష్టం చేశారు. ప్రతి అడ్మిన్ తమ గ్రూప్ పేరు, అడ్మిన్‌ల పూర్తి వివరాలు, ఫోన్ నంబర్లు, సభ్యుల సంఖ్య, గ్రూప్ ఏర్పాటు ఉద్దేశ్యాలను పోలీస్ స్టేషన్‌కి తక్షణం సమర్పించాలని ఆదేశించారు. గ్రూప్‌లో ఎవరు అభ్యంతరకరమైన లేదా చట్టవిరుద్ధమైన కంటెంట్ పోస్టు చేసినా, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన తక్షణమే తొలగించకపోతే అడ్మిన్‌పైనే కేసు నమోదవుతుంది అని ఎస్ఐ కఠినంగా హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలు చట్ట విరుద్ధ చర్యలకు వేదిక కాకూడదని, ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే ప్రయత్నం ఏదైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి

పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు,యిర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, తడికమల్ల సుబ్బారావు, రాచూరి సాయి, తిరుపతయ్య, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## 'హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్'ను విద్యాశాఖ అధికారి తనిఖీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి విద్యార్థి విద్యా హక్కు పొందేలా ప్రభుత్వం అమలు చేస్తున్న 'హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్' కార్యక్రమం పుల్లలచెరువు మండలంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం అమలును శనివారం మండల విద్యాశాఖ అధికారి ఎం.జె.ఇందిరా ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆమె ప్రత్యేక అవసరాల విద్యార్థుల ఇళ్లను సందర్శించి వారి అభ్యాసం, నేర్చుకునే పద్ధతులు, తల్లిదండ్రుల స్పందన తదితర అంశాలను తెలుసుకున్నారు. పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడి వారు నేర్చుకున్న విషయాలను వినిపించమని కోరారు. పిల్లలు చూపిన ఉత్సాహం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని ఎం.జె. ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి శనివారం పాఠశాల లకు రాలేని ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఐఇఆర్పి టీచర్లు ఇంటికి వెళ్లి వారికి తగిన పద్ధతుల్లో బోధిస్తున్నారు. ఈ విధానం పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచి విద్యా హక్కును అందించడంలో కీలక పాత్రపోషిస్తోంది. తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా మండలంలోని పలు గ్రామాల్లో చదువుతో పాటు సాంఘిక విలువలు, మానసిక అభివృద్ధి పట్ల కూడా శ్రద్ధ చూపుతున్నట్లు ఆమే తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐఇఆర్పి టీచర్ రంజిత్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని ఎంపీపీ దావూరి వెంకట లలితమల్లేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గౌరవ ఎంపిపి,ఎంపీడీవో ఎస్.వెంకటరమణ లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అనేక సంవత్సరాలు తెలుగువాళ్లు అందరూ మదరాశీలుగా పిలవబడి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగా తెలుగు మాట్లాడే వాళ్ళు అంత ఒక రాష్ట్రంగా ఏర్పడి ఆత్మగౌరవాన్ని సాధించారని అన్నారు. ఆయన త్యాగాన్ని స్మరించుకోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు, కార్యాలయం సూపరిండెంట్ సిహెచ్. జలజ,పంచాయతీరాజ్ ఏఈ సేతు రామచంద్రరావు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



రేపల్లె మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సోడాయపాలెం ఎస్సై జి జ్యోతి అన్నారు. శనివారం కైతేపల్లి గ్రామంలో మాదకద్రవ్యాల నివారణ, హెల్మెట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జ్యోతి మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని ఈ మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండి మంచి భావి భారత పౌరులుగా రూపొందాలని గ్రామ ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. చిన్నవయసునుండే తల్లిదండ్రులు పిల్లలకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించి వాటి భారం నుండి పిల్లలను కాపాడాలన్నారు. యువత పరుగులు పెట్టి వాటిని ఆస్వాదించడంతో వారి యొక్క విలువైన జీవితాలను కొల్పవడమే కాకుండా సమాజాన్ని కూడా పాడు చేస్తున్నారని చెప్పారు. మాదకద్రవ్యాలే కాకుండా హెల్మెట్ వినియోగంపై కూడా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## విపత్తులొచ్చినా ఆగని సంక్షేమం

**ఆర్థిక లోటులోనూ ప్రభుత్వ పథకాలు అమలు**

**పింఛన్ల పంపిణీలో మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు, తుఫాను వచ్చినా ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందటంలో ఎలాంటి జాప్యం జరగరాదన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శనివారం యండలంలెపి తూర్పునాయుడుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32 వేల కోట్లను పేదలకు ఇస్తున్నామన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన చెప్పారు. మొంథా తుఫాను సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షించి అధికారులకు దిశ నిర్దేశం చేసినట్లు వివరించారు. చరిత్రలో ఎన్నడు లేనట్లుగా ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం వలన ప్రాణనష్టాన్ని నివారించగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎంపీడీవో దేవసేనకుమారి, తహసిల్దార్ ఆంజనేయులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఆగని సంక్షేమం

**పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఉన్నా పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు అన్నారు. శనివారం నగరంలోని ఒకటవ డివిజన్ త్రోవగుంట నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను ఎమ్మెల్యే జనార్ధన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వచ్చినా ఒకటో తారీకునే పింఛన్లు ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ 32.5 వేల కోట్లు పేదలకు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు.ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నగరపాలక సంస్థ సచివాలయ సిబ్బంది, డివిజన్ నాయకులు, ప్రజల పాల్గొన్నారు.

# ‘మొంథా’ తుపాను ఫైటర్స్‌కు సత్కారం

**విపత్తు సమయంలో విశేష సేవలకు ప్రభుత్వం ప్రశంసలు**

**సముద్ర తీరం, ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అనునిత్యం పర్యవేక్షణ**

**జిల్లా మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కొండయ్య, ఆర్డీవో, కమిషనర్ సేవలు అమోఘం**

**సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం**

ఒంగోలు, మేజర్ న్యూస్ : మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొని విపత్కర సమయంలో ప్రజా సేవలో నిమగ్నమైన జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను ప్రభుత్వం ప్రశంసించింది. జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి,





ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర్లు విశేష సేవలను అభినందించారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు, సంతనూతలపాడు, చీరాల ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, ఎం.ఎం.కొండయ్య, ఆర్డీవో, కమిషనర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించి మొంథా తుఫాను ఫైటర్ అనే ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఒంగోలు నగరంలో తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దామచర్ల వివరించారు. పోతురాజు కాలువ, నల్లవాగు ఆధునికరణకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల ఒంగోలు నగర ప్రజలు, ఒంగోలు మండలం, కొత్తపట్నం మండలాల ప్రజలు, నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# తుపాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**పునరావాస కేంద్రాల్లో రేషన్, నగదును అందజేసిన ఎమ్మెల్యే బిఎన్, జేసి గోపాలకృష్ణ**

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : తుఫాను ప్రభావ ప్రాంతాలలో బాధిత ప్రజల సాధారణ జీవితానికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ చెప్పారు. శనివారం మద్దిపాడులోని పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులను స్థానిక శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ జయంతిబాబులతో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో ఉన్నవారికి 25 కేజీల బియ్యం, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ పామ్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళదుంపలను ఇస్తున్నామన్నారు. మత్స్యకార కుటుంబాలు అయితే ఈ నిత్యవసర సరుకులతో పాటు 50 కేజీల బియ్యం ఇస్తున్నట్లు చెప్పారు.



పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన ప్రతి వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున, ముగ్గురు ఉంటే మూడు వేలు లేదా గరిష్టంగా కుటుంబానికి 3000 ఆర్థిక సహాయాన్ని కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందిస్తున్నామన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ పునరావాస కేంద్రాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత తక్షణ జీవనాధారం కోసం ప్రభుత్వం ఈ విధమైన సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేయటం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించగలిగామన్నారు. వివిధ రూపాలలో జరిగిన నష్టానికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. జయంతి బాబు మాట్లాడుతూ జిల్లాలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని చెప్పారు. ఈ వివరాలను ప్రభుత్వానికి పంపించి త్వరగా పరిహారం వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# ఉద్యోగ నిర్వహణలో విలువలు పాటించాలి

**అవగాహన సదస్సులో విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, విజిలెన్స్ సిఐ బి.టి.నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్ భవనంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్రం విజిలెన్స్ కమిషన్ అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. తదనుగుణంగా విద్యుత్ భవనంలో విద్యుత్తు ఉద్యోగులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ ఉద్యోగులు నీతిగా, పారదర్శకంగా, విలువలతో ఉద్యోగం చేయాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజంలో మనం కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులతో సమగ్రతతో దేశ అభివృద్ధికి పాటుబడుతూ నీతిగా, పారదర్శకంగా విలువలతో పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/ఆపరేషన్ హరిబాబు, హైమావతి, నాగేశ్వరావు, పాపారావు, సీనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వగ్గంపల్లిలో ఎస్ఎస్సి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి




పామూరు, మేజర్‌న్యూస్ : పామూరు మండలం పరిధిలోని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏక స్వరంతో కోరుతున్నారు. ప్రస్తుతం విద్యార్థులు సుమారు 15 కిలోమీటర్ల దూరంలోని పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు వెళ్లి పరీక్షలు రాయాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల కొరతతో పాటు ఎండాకాలపు వేడి భద్రత సమస్యలు విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.ప్రతి సంవత్సరం వగ్గంపల్లి, చిలంకూరు, వీరభద్రాపురం, పడమట కట్టకిందపల్లి, నర్రమారెల్ల, మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రెండువందల మందికి పైగా విద్యార్థులు పామూరుకు వెళ్లాల్సి వస్తుంది. పరీక్షా రోజుల్లో తగిన వాహనాలు అందుబాటులో లేకపోవడం పర్యవేక్షణ కష్టాలు తల్లిదండ్రులను ఆందో ళనకు గురిచేస్తున్నాయి.వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పరీక్షలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. పది విశాలమైన తరగతి గదులు రెండువందల సీట్ల సామర్థ్యం సరిపడిన ఫర్నిచర్, ప్రహరీ గోడ, పర్యవేక్షణకు తగిన స్థలం, ఆటస్థలం ఉన్నాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా మారితే ఐదు పరిసర మాధ్యమిక పాఠశాలలకు సౌకర్యం కలుగుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు.మా పిల్లలు దూరప్రయాణం భయంతోనే పరీక్షల ముందు ఒత్తిడికి గురవుతున్నారు. వగ్గంపల్లి పాఠశాలనే కేంద్రంగా నిర్ణయిస్తే ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ వస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గ ఈ విన్నపంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ విద్యార్థుల భద్రతా సమస్యలు, పరీక్షా సౌకర్యాల లోపాలు లాంటి విషయాలపై లోకేష్ తరచుగా చురుకైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ ప్రాజ్ఞాపన త్వరలోనే ఫలితాన్ని ఇస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: వైయస్ఆర్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి నాయకత్వంలో శనివారం వైసిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు చాంద్ బాషా (బుజ్జి భాయ్), శ్రీరామ్ శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య, పాలేటి ప్రేమ్, గురవయ్య, నాయబ్ రసూల్, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, పందిటి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలుస్తూ, వారికి నేరుగా ప్రభుత్వ సాయం అందేలా చూస్తున్నారని ఎర్రగొండపాలెం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు సకాలంలో, గౌరవప్రదంగా అందాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా శనివారం సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గస్థాయి పోటీలకు మండలంలోని శీలం వారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ హైస్కూలు విద్యార్థి సిహెచ్ తేజస్విని, సిఎస్‌పురం హైస్కూలు విద్యార్థి యం.రహేలు, కెజిబివి విద్యార్థిని జి.హిమమహేశ్వరి నియోజకవర్గ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాగులో పడి రెండు గేదెలు మృతి



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటివారి పాలెం గ్రామంలో గోను గుంట బాబురావు అనే రైతు పశువులు కాసుకోవడానికి పొలం వెళ్ళాడు. అయితే పశువులు దాహం కొరకు దొర్నా పాగు లోకి దిగడం జరిగింది వాగులో సుడి గుండంలో పడి రెండు గేదెలు మరణించడం జరిగింది. రైతు గోనుగుంట బాబురావుకి నాలుగు లక్షల రూపాయలు నష్టపోవడం జరిగింది ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొన్నారు.

# ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం సిపిఐ కార్యాలయ ఆవరణలో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు డి.శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం ఏఐటియుసి నాయకులు దాసరి మల్లికార్జున అధ్యక్షత వహించారు అనంతరం డి.శ్రీనివాస్ మాట్లాడుతూ 1920లో ముంబై నగరంలో ఏర్పడిన ఏఐటీయూసీ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం కార్మికులను సమీకరించి ఉద్యమించి నటువంటి చరిత్ర కలిగిన ఏఐటీయూసీ అని అన్నారు. అదేవిధంగా చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి సాధించుకున్నటువంటి డిమాండ్స్‌ను ఈరోజు మన దేశ పాలకులు మతోన్మాద బిజెపి కార్మికుల చేత 16 గంటలు పని చేయిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఈ దేశంలో ప్రతి కర్మాగారంలో కార్మికులు నిరంతరం శ్రమించడం వల్ల దేశ అభివృద్ధికి శ్రామికులు చేస్తున్న శ్రమను గుర్తించి వారి హక్కులను వారికి యధావిధంగా పొందేలా ప్రభుత్వం చూడాలని ఆయన అన్నారు. దాసరి మల్లికార్జున మాట్లాడుతూ శ్రామికుల కోసం ఎనిమిది గంటల పని హక్కుల చట్టాన్ని అమలు చేసే విధంగా పోరాటం చేస్తామని ఆయన అన్నారు కార్మిక రక్షక చట్టాలను అమలు చేసి పనికి తగిన వేతనాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు మండల సిపిఐ సహాయ కార్యదర్శి ఎస్కే కాశిం, తిరుమలయ్య, ఎస్ ఎస్ పి శాఖక కార్యదర్శి పవన్ కుమార్ ట్రైలర్ అసోసియేషన్ నాయకులు దాదాసాహెబ్ భువన కార్మికుల సంఘం నాయకులు మరియా దాస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల పిఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పలువురు లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని అమలుచేసి రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అదేవిధంగా ప్రతినెల ఒకటవతేది ఉదయాన్నే ఇంటివద్దకు వచ్చి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడం ప్రజాప్రభుత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, టిడిపి నాయకులు కుక్కల రమణయ్య, ఇంద్ల లక్ష్మణ్, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీలో టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలకేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో సిఎస్‌పురం పంచాయతీ వార్డుమెంబర్, మండల టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పలువురు నాయకులు పాల్గొని సచివాలయ సిబ్బంది అధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కులమతవర్గాలకు పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పింఛన్ అందజేస్తున్నట్లు అదేవిధంగా ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, యస్.పి.నాయుడు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పోలీస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



రేపల్లె, మేజంన్యూస్: అన్ని అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పది విశిష్టమైనదని డి ఎస్ పి ఆవుల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ప్రారంభించారు 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం చేయటం యువత స్వచ్ఛందంగా విచ్చేసి రక్తదానం పెంపొందించాలని తెలిపారు. రక్తదానం పట్ల ప్రజల ఉండ అపోహను యువత తొలగించాలని సూచించారు.పట్టణ సిఐ మల్లికార్జున రావు మాట్లాడుతూ రక్తదాతల ప్రాణదాతలని ప్రభుత్వ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఈ ప్రాంతంలో చాలామందికి ఉపయోగపడిందని అందరూ రక్తదానం పెంపొందించి సహాయ పడవలసిన కోరుతున్నామన్నారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి గణేష్ పర్యవేక్షించారు ఈ శిబిరంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది హాస్పటల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది జమీర్ ,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కరణం బలరామకృష్ణమూర్తి పుట్టినరోజు వేడుక

చీరాల, మేజంన్యూస్: బడుగు బలహీన వర్గల ఆశ జ్యోతి మా పెద్దాయన కరణం బలరాం కృష్ణ మూర్తి జన్మదిన వేడుకలు తేళ్ల రాంబాబు ఆధ్వర్యం లో తోటవారిపాలెం కాలువ కట్టమీద ఉన్న ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో తేళ్ల రాంబాబు మాట్లాడుతూ 40 సంవత్సరాల ప్రజ జీవితంలో ఎన్నో ఉద్యోగాలు ఇప్పించారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎన్నో మేలులు చేశారు . అంతే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అండగా ఉంటూ ప్రతీ పేద వారికి గొప్ప చేయుతని అందించిన గొప్ప దేవుడు కరణం బలరాం కృష్ణ మూర్తి , ఆ లాంటి కరణంవారి కుటుంబం చీరాల ప్రజలకు ఎప్పుడు అండగా వుంటుంది . రాబోయే రోజుల్లో కరణం బలరాం కృష్ణ మూర్తి గారి వారసుడిగా మా అన్నయ్య కరణం వెంకటేష్ బాబు ని చీరాల లో ఉన్న ప్రజలు అందరు మంచి మనస్సుతో ఆశీ ర్వా దించి , మీ అందరి చల్లని దీవెనలతో కరణం వెంకటేష్ బాబు గారిని గెలిపించలి అని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

సూర్య
www.suryaa.com



# గ్రామాలలో సంక్షేమ, సహాయ కార్యక్రమాల వెల్లువ

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం నెల మొదటి తారీకు ఉదయాన్నే సంక్షేమ పథకాలు అయినా సామాజిక పెన్షన్ల పంపిణీ, రేషన్ సరుకుల పంపిణీతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం వీటికి తోడు సహాయక కార్యక్రమంలో భాగంగా మొంథా తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయుట జరిగింది దీనితో పల్లెలలో గ్రామాలలో ప్రజలు సంతోషంతో ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడుచున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉండిన కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి నెల మొదటి తారీకున ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని రుజువు



చేసుకుంది ఈ సందర్భంగా ఉదయాన్నే పింఛన్ పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది కి అభినందనలు. ఈ రోజు ఒక వైపు పింఛన్ పంపిణీ చేస్తూ, మరోవైపు మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. తుఫాను పరిస్థితులను ముందుగా అంచనా వేసి పార్టీలకు అతీతంగా పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా శాసనసభ్యులు సూచనలు మేరకు కర్తవ్య నిర్వహణ చేసిన మండల రెవెన్యూ అధికారి మరియు రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు అదేవిధంగా గ్రామ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి కి అభినందనలు. గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రోజు నుంచి నవంబర్ నెల రేషన్ పంపిణీ చేస్తూనే, తుఫాన్ సహాయం నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర రెడ్డి, సత్రా హరికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాఠశాలలను సందర్శించిన ఉపవిద్యాధికారి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఉపవిద్యాధికారి ఏ.చంద్రమౌళీశ్వర్ శనివారం ఆకస్మికంగా మండలంలోని కందులూరు, నిడమనూరు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ పుస్తకాలు తనిఖీ చేశారు. సిలబస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మూల్యాంకన పత్రాలు పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. సంతృప్తిగా చేయని ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులలో కనీస సామర్థ్యాలు చదవడం, రాయడం అందరికీ రావాలని, వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పదవ తరగతి కి ప్రత్యేక ప్రణాళిక అమలు పరచాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సారి వచ్చేసరికి పొరపాట్లు సరిదిద్దుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఇఓ 2 తన్నీరు బాలాజీ తనిఖీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కందులూరు ప్రధానోపాధ్యాయులు భాస్కర్, శ్రావణ్, నిడమానూరు ఇంచార్జీ హెచ్‌యం బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన పందిటి హరీష్



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి పింఛన్ వెనుక ఒక కుటుంబానికి భరోసా ఉంది అని టిడిపి యువ నాయకుడు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు పందిటి హరీష్ అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తూ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ ప్రజల సౌఖ్యం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎవరూ ఆకలితో ఉండకూడదన్న దృష్టితో భరోసా పథకం రూపుదిద్దుకుంది అని అన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ పలువురు నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రమైన సిఎస్‌పురం పంచాయతీలో యన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు అందించి అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒకేరోజు ఇంటివద్దకు వచ్చి అందించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాప్రభుత్వ పాలనకు ప్రజాసంక్షేమానికి నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా అభివృద్ధి చేసి టిడిపి కూటమి ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు. అదేవిధంగా సిఎస్ పురం పట్టణంలో పలు ప్రాంతాల్లో జరిగిన పంపిణీలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య,పోకలమాల్యాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డునెంబర్లు మన్నేపల్లి కార్తీక్, రుసుంషాన్, బత్తుల వెంకటాద్రి, తోట చిన్నా, సంగిశెట్టి రమేష్, రేనాటి వెంకటేశ్వర్లు, ఎఎంసి డైరెక్టర్ బి.వి.రమణ, వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో భక్తులు మృతి బాధాకరం: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ ఆలయ సంఘటన పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంఘటన తెలిసిన వెంటనే శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం తోను కాశీ బుగ్గకు అతి దగ్గరలో ఉన్న పలాస స్టేషన్ అధ్యక్షులు జిల్లా మన్మధరావు లతోను మాట్లాడి అక్కడ విషయాలపై ఆరా తీశారు ఆ ప్రాంతంలో మాజీ సైనికుల కుటుంబాల, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు వీళ్ళయినంతవరకు అండగా ఉండాలని సహాయ చర్యలు ప్రభుత్వ అధికారులకు సహాయం చేయాలని ఆ ప్రాంతంలో మాజీ సైనికులు సూచించారు. తొక్కి సలాటలో మరణించిన భక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని తాండ్ర సాంబశివరావు ప్రార్థించారు.

## మానవ మనుగడకు పకృతి వ్యవసాయమే మేలు




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క రైతు ప్రకృతి పద్ధతిలో పండించిన బియ్యం, కూరగాయలను తినడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని బొర్రా వారిపాలెం, ప్రజ్ఞం, గ్రామాలలో ప్రకృతి వనరుల కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రసాయనాలు వాడే ఆహారం తినటం వలన అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంద న్నారు. మరో ముఖ్య అతిథులు అడిషనల్ డిపి మోహన్ మరియు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరాజు ఇరువురు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు మీ ఇంటి దగ్గర పెరట్లో కూరగాయ తోటలు పెంచుకోవాలని తెలిపారు. రాబోవు రోజులలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు కషాయ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు వరదానమ్మ, శ్రీనివాసరావు, ఎం టి నేల ప్రకాష్ కుమార్ యూనియన్ ఇంచార్జీలు శివకుమారి, ఆశీర్వాదం, ఐ సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## ముగిసిన చాతుర్మాస్య వ్రత దీక్షలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం నందు శనివారం చాతుర్మాస్య దీక్షల ముగింపు సందర్భంగా 254వ గీతా గ్రాన కర్పూర యజ్ఞం నిర్వహించినట్లు సాధన మండల అధ్యక్షురాలు బూరెల అరుణ కుమారి తెలిపారు.ఈ సందర్భంగా విద్యాశ్రమంలో ఆలపాటి ఉపేంద్ర జ్యోతి ప్రజ్వలనను గావించారు.విశిష్ట అతిథిగా నరేంద్ర రామానుజ దాస స్వామి విచ్చేసి గురు స్తోత్రము పురుష సూక్తము మానసిక మంత్రములు పారాయణ నిర్వహించారు. అనంతరం గీతా గ్రాన కర్పూర యజ్ఞం నిర్వహించారు. కర్పూరయజ్ఞంలో మానేపల్లి జగదీష్ కరుణ గాయత్రి పాలకుర్తి మనోహర్ మాధవి కొత్త మాస పూర్ణ



చంద్రశేఖర్ సావిత్రి దంపతులు పాల్గొని యజ్ఞం నిర్వహించారు.మధ్యాహ్నం 12 గంటలకు దీపోత్సవం జరిపారు.అనంతరం విచ్చేసిన భక్తులందరూ సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## పంటను పరిశీలించిన బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని అలగాయపాలెం పరిసర ప్రాంతాల్లో దెబ్బతిన్న చామ గడ్డ పంటను కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు త్వరితగతిన నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మండలంలో అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నా పలువురు నాయకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## కూటమి నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. చందోలు గ్రామంలో తుఫాన్ బాధితులకు పిట్టలవానిపాలెం మండల టిడిపి కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్ శుక్రవారం ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. 25 కేజీల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంప, బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందోలు వీఆర్వో అరుణ,కూటమి నాయకులు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మహమ్మద్ రజాక్, నీటి సంఘాల అధ్యక్షులు ఇస్మాయిల్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), యూనిట్ ఇంచార్జ్ సోహెల్, బాజీ తదితరులు పాల్గొన్నారు.



## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన తహసీల్దార్: వెంకటేశ్వరావు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు మండల తహసీల్దార్ వెంకటేశ్వరరావు కూటమి ప్రభుత్వం ఉచితంగా నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. చందోలు గ్రామంలో తుఫాన్ బాధితులకు పిట్టలవానిపాలెం మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు మండల టిడిపి కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్ ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. 25 కేజీల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంప, బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మహమ్మద్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపిడివో సత్యం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నాడు స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావులు కలసి పరిశీలించడం జరిగింది. మండలంలో 13 సచివాలయాల పరిధిలో సుమారు 5500కు పైగా సామాజిక భద్రత పెన్షన్లు ఉండగా 91శాతం పెన్షన్ల పంపిణీని సిబ్బంది ద్వారా శనివారం నాడు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. మిగిలిన వారందరూ కూడా స్థానికంగా కొంతమంది లేకపోవడం, అలాగే తర్వాత నెలలో తీసుకుందామని లబ్ధిదారులు ఉన్నారని, ఒకవేళ పెన్షన్ కోసం ఉండే వాళ్లకు ఇంకా రెండు రోజులు సచివాలయాల పరిధిలో





సిబ్బంది అందుబాటులో ఉండి, పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని దాని వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. పెన్షన్ దారులు ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన సిబ్బంది రెండు రోజులపాటు అందుబాటులో ఉంటారు కావున ఇబ్బందులు పడాల్సిన అవసరమేమీ లేదని, సామాజిక భద్రత పెన్షన్ దారులకు సేవలందించడానికి తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్ న్యూస్: గ్రామాలలో పారిశుధ్యం పట్ల అందరూ ఆలోచన కలిగి అధికారులు సూచించిన ప్రదేశంలోనే చెత్తను వేయాలని వేజర్లవారిలంక సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మి సోమశేఖర్ అన్నారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు అనగాని శివప్రసాద్ రావు సూచనల మేరకు గత రెండు రోజుల క్రితం వచ్చిన మంతా తుఫాన్ కారణంగా గ్రామంలో ఎలాంటి అంటూ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు శానిటేషన్ చేపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్ల అంజయ్య , సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని మండల టిడిపి బిసీసెల్ ప్రధానకార్యదర్శి దొరతిరపతయ్య, పలువురు నాయకులు అన్నారు. మండల టిడిపి సీనియర్ నాయకులు యన్.సి. మాలకొండయ్య అధ్వర్యంలో శనివారం మండలంలోని వి.బైలు,మైలుచర్ల గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పింఛన్లు ఒకటవతేదీనే లబ్ధిదారులకు అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో దొరతిరపతయ్య, జమకాల బ్రదర్స్, సారె వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పునరావాస బాధితులకు సరుకులు పంపిణీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యం క్విజ్ హైస్కూల్ పునరావాస కేంద్రంలో 109 పునరావాస బాధితులకు రెండు లక్షల 87 వేల రూపాయలను, అదేవిధంగా బియ్యం, కందిపప్పు, నూనె, పంచదార, ఉల్లిపాయలు తదితర నిత్యవసర వస్తువులను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి, సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వర్రావు, రాష్ట్ర టిడిపి మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి, 39 డివిజన్ టిడిపి అధ్యక్షులు కొల్లా మహేష్, వీఆర్వో జి.వినీల తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి వీటిని పంపిణీ చేశారు. ప్రభుత్వం పునరావాస కేంద్రంలో బాధితులకు అందించిన నగదు, నిత్యవసర వస్తువులను సద్వినియోగపరుచుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ, కార్పొరేటర్‌లు మలగా రమేష్, నూక తోటి మస్తానమ్మ ఈశ్వరరావు, టిడిపి నాయకులు వివరం గోవిందు, వాస్ పల్లి వెంకటేశ్వర రెడ్డి, కరిచేటి శ్రీనివాసరావు, పత్తిపాటి వెంకటేశ్వరరావు, అమానుల్లా, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వీఆర్వో జి.వినీల పర్యవేక్షించారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వరద బాధితులకు నిత్యాసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ మహాకార్యం నా చేతుల మీద జరగటం ఎంతో సంతృప్తి నిచ్చిందని స్పష్టం చేశారు. వరద బాధితుల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్ రెడ్డి, ఎంపిడిఓ నాసర్ రెడ్డి, తెదేపా అధ్యక్షుడు షేక్ మాబ్, ఏరువా మల్లికార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హారిక, జనసేన పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మురళి, కొప్పుల సుబ్బారెడ్డి, దేసు నాగేంద్రబాబు, రావికింది నరసింహారావు, కటికల దానం, నాయకులు, వీఆర్వో వెలుదండ నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డులు ప్రైవేటు వ్యక్తుల పంపిణీ సరికాదు

కనిగిరి, మేజర్‌న్యూస్: పేదలకు రేషన్ పంపిణీ చేసే స్మార్ట్ రైస్ కార్డులను ప్రైవేట్ వ్యక్తులు పంపిణి చేయడం సరియైన పద్ధతి కాదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పాత రేషన్ కార్డులు స్థానంలో క్రొత్త స్మార్ట్ రేషన్ కార్డు క్యూఆర్ కోడ్, స్కాన్ అవకాశాన్ని పొందుపరిచి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండాలని సదురు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు పంపిణీ చేయాల్సి ఉండగా కనిగిరి పట్టణంలో ప్రైవేట్ వ్యక్తుల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నారని తెలిపారు .దీని కారణంగా చాలా అవకతవకలు జరిగి రేషన్ కార్డు ప్రజలకు అందకపోవడంతో ఎవరిని అడగాలో అర్థం కాక చాలా ఇబ్బంది పడుచున్నారని తెలియజేశారు. ప్రయివేట్ వ్యక్తుల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ ఆపివేసి సమగ్రమైన దర్యాప్తు జరిపి ప్రతి లబ్ధిదారునికి క్రొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్సై నాగరాజు రాష్ట్రీయ ఏక్తా దివస్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఉన్నత పాఠశాల మైదానంలో స్థానిక ఎస్సై జె.నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు పాటుపడి ఎంతో కృషిచేసిన ఉక్కుమనిషి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అందుకే కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి నాడు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఏర్పాటు చేసి జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగానే జాతీయ సమైక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులు యువకులతో కలిసి ప్రతిజ్ఞ చేయిస్తూ, కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా సమైక్యంగా ఉంటూ, దేశ సమైక్యతను కాపాడుతూ, దేశ ఉజ్వల భవిష్యత్తుకు కలిసికట్టుగా ఉంటూ, విద్రోహులను తరిమికొడదామని యువకులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం యువకులు,సిబ్బంది, ఉత్సాహవంతులతో కలిసి 2కే రన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రిటైల్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, జూనియర్ కళాశాల లెక్చరర్ అల్లూరయ్య, సిబ్బంది సలీం, నారాయణ రాజేష్, వీరభద్ర, మాజీ సైనికులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠలో బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని క రేడు పంచాయతీ అలగాయపాలెం గ్రామంలో శ్రీ సీతా రాముల వారి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని స్వామి వార్ల తీర్థ ప్రసాదం స్వీకరించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు యుంపిపి దంపతులు వాయిల మంగమ్మ, తిరుపతి, తెడ్డు శ్రీనివాసులరెడ్డి,పార్టీ నాయకులు రావులకొల్లు బ్రహ్మానందం, కోటు కోటిలింగం, గణేశం గంగిరెడ్డి, చీమల రాజామ, అప్పనబోయిన రాజేష్, తల్లపనేని గోపి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, వెలిచెర్ల చంద్రశేఖర్, కోటు కోటయ్య, మద్దసాని నవీన్ వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి దేవస్థానంలో లక్ష దీపోత్సవం





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని శనివారం లక్ష దీపోత్సవం నిర్వహించారు. 200 మంది మహి ళలు ఇన్ పూజలో పాల్గొన్నట్లు దేవాలయ అభి, వృద్ధి కమిటీ అధ్యక్షులు సోనుగుంట్ల సాయి బాబా తెలిపారు. పూజలో ఆలపాటి ఉపేంద్ర..సునీత దంపతులు పాల్గొనీ పూజలు చేశారు. పూజలను జానపాటి లీలా వేణుగోపాల శర్మ,వారి కుమారులు భక్తుల చే నిర్వహింప జేశారు. ఈ కార్యక్రమాలను బొలి శెట్టి సునీల్ కుమార్,తమ్మన సుబ్బారావు, దేవస్థాన కమిటీ సభ్యులు మరియు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతినెల ప్రతిష్ఠాంతకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకటవ తేదీన పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయ పరిధిలో ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బందిచే ఈ పంపిణీ చేసినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఒకవేళ ఎవరైనా మిస్ అయి ఉంటే మరుసటి రోజు ఈ పంపిణీ చేస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: కొత్తరెడ్డిపాలెంలో శనివారం టిడిపి నాయకులు యేరువ సుబ్బారెడ్డి సోదరుని వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులుఅశ్వరాధించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, శోభారాణి, నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శిలో జరిగే సీఐటీయూ 13వ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని నాయకులు బోడపాటి హనుమంతరావు కోరారు 8వతేది జరిగేప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చెయ్యలని కోరారు. ఈ బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్ర కార్యదర్శి కరుసాల సుబ్బారావమ్మ సీఐటీయూ కార్యదర్శి కే.ఉమా మహేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని ఆయన కోరారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో వరి పొలాలను దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధానశాస్త్రవేత్త జి.రమేష్ పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ ఇటీవల తుఫాను వల్ల పడిపోయిన కోతకు వచ్చిన వరి మొక్కలు మొలకెత్తవచ్చునని చెప్పారు. అలాంటి సమయంలో మొక్కలను నిలబెట్టుకొని లీటరు నీటికి 50గ్రాముల ఉప్పునీటి ద్రావణాన్ని కలిపి పైరుపై పిచికారీ చేయడం వలన విత్తనాలు మొలకెత్తకుండా నివారించుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి పంటలను కాపాడుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఎ.తిరుమలరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు వి.విజయ నిర్మల, గ్రామ రైతుకు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలో క్లస్టర్ 8 పరిధిలోని 2014 బూతు హస్నానబాద్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి యన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేసిన క్లస్టర్ 8 కో కన్వీనర్, ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యు.సి ప్రధాన కార్యదర్శి పసుపు సైనికుడు ఈదర మల్లయ్య వికలాంగులు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం అందేలా చూస్తాం

### బాధిత రైతులను పరామర్శించిన నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుఫాన్ వలన పంట నీటమునిగి, నష్టాల్లో కూరుకుపోయిన రైతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పరామర్శించారు. పొదిలి, కొనకనమిట్ల మండలాల్లోని మునగపాడు గ్రామం, నాగరాజు కుంట గ్రామాలకు చెందిన మిర్చి, వేరుశనగ, కందులు, బొబ్బర్లు, మినుము సాగు చేసే రైతులను కలిసి నీటమునిగిన పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కల్యాణ్ చక్రవర్తి రైతులకు ధైర్యం చెప్పారు. పరిస్థితి మొత్తాన్ని కూటమి ప్రభుత్వానికి తెలియజేసి, త్వరితగతిన నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రతి రైతుకు ఫసల్ భీమా, స్టేట్ ఇన్పుట్ ఇన్సూరెన్స్ వస్తుందని అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రతి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్య దర్శి మాకినేని అమరసింహం, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, బెల్లం కొండ విజయలక్ష్మి, యువమోర్చా నాయకులు రాజేష్ వర్మ, కొనకన



మిట్ల మండల అధ్యక్షులు మన్నం సురేష్, పొదిలి రూరల్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కిలారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 3న దళిత సాంస్కృతిక వీరుడు పైడి తెరీష్‌బాబు జయంతి స్మారక సభ

### దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత కవి, సినీ రచయిత పైడి తెరీష్‌బాబు జయంతి స్మారక సభ నవంబర్ 3 సోమవారం సాయంత్రం 5 గంటలకు ఒంగోలు ఎంసీఏ భవన్లో జరుగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ పైడి తెరేష్ బాబు గాయకునిగా, కవిగా, సంగీత కారుడుగా, దళిత సాహితీవేత్తగా తెలుగు సాహితీ లోకంపై చెరగని ముద్ర వేశారన్నారు. 1963 నవంబర్ 3 న ఒంగోలు గద్దలగుంటలో జన్మించిన తెరీష్ బాబు సమాజం మెచ్చే కవిగా ఎదిగారన్నారు. కొత్తగూడెం లోని ఆలిండియా రేడియోలో వ్యాఖ్యాతగా తన ఉద్యోగ జీవితం ప్రారంభించారన్నారు. జయంతి సభకు హిందీ యూనివర్సిటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జివి రత్నాకర్, నాటక ప్రయోక్త రచయిత దెంచినాల శ్రీనివాస్, దళిత కవులు వేము ఎల్లయ్య, నూకతోటి రవికుమార్, కత్తి కళ్యాణ్, ఎఱ్ఱాశాస్త్రి తదితరులు హాజరవుతారు అన్నారు.

## ప్రజల పాలిట ఆపద్బాంధవులు గొట్టిపాటి లక్ష్మీ దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ప్రజల పాలిట నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలుగుయువత నాయకులు అన్నారు. తుఫాను కారణంగా నియోజకవర్గంలో అతి భారీ వర్షాలు కురిసాయి. ఎక్కడ సమస్య ఏర్పడితే డాక్టర్ లక్ష్మీదంపతులు అక్కడికి వెళ్లి మేమున్నామంటూ సమస్యలను పరిష్కరించారని అన్నారు. నియోజకవర్గంలో గ్రామాల్లో పర్యటిస్తూ, ముందుగా ప్రజలను అప్రమత్తం చేస్తూ నష్ట నివారణ తగ్గించారని అన్నారు. ఊరూరా తిరుగుతూ సేవా కార్యక్రమాలతో మరోసారి తమ నిబద్ధతను చాటుకున్నారని అన్నారు. గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్‌లను ఘనంగా సన్మానించారు. తుఫాన్ ప్రాంతాలలో వరదలు బాధితులకు డాక్టర్ లక్ష్మీ చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన ఫోటో ఆల్బమ్‌ను అందచేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ ఇమాంస

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు 226 బూత్ పరిధిలో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్వలి సచివాలయంసిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీరాముల పోరాటం తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాయకం



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మల్లి, సత్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పంపిణీలో నారపుశెట్టి పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్యాలయంలో పెన్షన్దారులకు దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకు తానే అయ్యాడు అన్నారు ఒకటో తారీఖున ఇంటికి పెన్షన్ పంపిస్తున్నాడని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న అక్కచెల్లెమ్మలు, ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నారన్నారు. తన విజనరీతో మొంథా తఫాను వంటి భారీ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారేళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, పలువురు వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరం మనం చేసుకోవాలని గ్రంథ పాలకురాలు విజయకుమారి అన్నారు. శాఖా గ్రంథాలయం ముండ్లమూరు నందు శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గ్రంథా పాలకురాలు వి.విజయ కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పాటు కు చేసిన సేవలు కొనియాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బీడీసీఎల్ నిర్వహకులు ఆర్.సుధాకర్, టి.డేవిడ్ పాఠకులు పాల్గొన్నారు.

# 69వ స్కూల్ గేమ్స్ ఎంపికను డిఈవో పరిశీలన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఈతముక్కల జడ్పీ హైస్కూల్ నందు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో జరిగిన రగ్బీ క్రీడా కారుల ఎంపికను డీఈవో ఎ.కిరణ్‌కుమార్ పరిశీలించారు. శనివారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల అండర్-14, 17లకు రగ్బీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ జరిగాయి. ఈ ప్రక్రియ ను డీఈవో కిరణ్ కుమార్ పరిశీలించి క్రీడాకారిణులను పరిచయం చేసుకుని, అభినందనలు చెప్పి ప్రోత్సాహాన్నిచ్చారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల పాఠశాలల నుండి సుమారు 200మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అండర్ 14కు 15 మందిని, అండర్ 17కు 15 మందిని జిల్లా స్థాయి జట్టు కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. తదనంతరం పాఠశాలలో పిఎం శ్రీనిధులతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ చక్కా వెంకటేశ్వర్లు, రగ్బీ జిల్లా సెక్రెటరీ చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య, ఉపాధ్యాయులు జి. శివయ్య, చెన్నకేశవులు రామాంజనేయులు, పీడీ పి.యశోద పాల్గొన్నారు.



# పొందూరులో తుపాను బాధితులకు చేయూత

## ఎస్టీ కాలనీ కుటుంబాలకు రేషన్, నగదు అందజేత

టంగుటూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొందూరు గ్రామంలో మొంథా తుఫాన్ దాటికి గ్రామంలోని ఎస్టీ కాలనీవాసుల జీవనాధారం కష్టతరంగా మారింది. ఇళ్లలోకి నీళ్ళు చేరి అనేక ఇబ్బందులు పడ్డారు. ఈక్రమంలో తుఫాన్‌కు సర్వం కోల్పోయిన 25 ఎస్టీ కాలనీ కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ సరుకులతో పాటు కొంత నగదు సహాయం కూడా అందజేశారు. అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ఎస్టీ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తహసీల్దార్ ఆంజనేయులు చేతులు మీదగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి కొటిలింగం, ఎంపీటీసీ పమిడి నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు అనందరావు, మాజీ ఎంపీటీసీ బలరాం, కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాస్, విద్యా కమిటి చైర్మన్ కప్పగంతు జయరామయ్య, గ్రామస్తులు ఉన్నారు.



## రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: భారతదేశ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని దాని పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి వ్యాసరచన,డిబేట్, క్విజ్‌పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన పొంది ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.మండల విద్యాశాఖ అధికారి పద్మావతి హైస్కూలు నుండి సోషల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

## సంకువానికుంట వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఈతముక్కల గ్రామం నుండి సూరారెడ్డిపాలెం వెళ్లే మార్గమధ్యంలో సంకువాని కుంట వద్ద ఎక్కువగా వాహనాలు ప్రమాదాలు జరుగుతూ ఉండటంతో, కొత్తపట్నం ఎస్ఐ. వేముల సుధాకర్ ఈతముక్కల గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందకుమార్ రెడ్డికి తెలపగా ఆయన సొంత నిధులతో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సై వేముల సుధాకర్ ఈ విషయంపై నందకుమార్ రెడ్డిని అభినందించారు. ఈ స్పీడ్ బ్రేకర్ల వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశాలు ఉన్నాయని ఎస్సై వేముల సుధాకర్ తెలియజేశారు. ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తద్వారానే ప్రమాదాలు అరికట్టవచ్చని తెలియజేశారు. స్పీడ్ బ్రేకర్లు వేయడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## కందిమళ్ళ పూర్ణచంద్రరావుకు డాక్టరేట్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కందిమల్ల పూర్ణ చంద్రరావుకి డాక్టరేట్ గత 27 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలు అందించి ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఎందరో విద్యార్థి జీవితాల్లో వెలుగులు నింపి ప్రిన్సిపాల్ గా అసోసియేట్ ప్రొఫెసర్గా సేవలందిస్తూ డేటా మైనింగ్ మరియు హెల్త్ కేర్ లో పరిశోధన చేసి వ్యాధిగ్రస్తులు వ్యాధి నిర్ధారణ మరియు సౌక వైద్యము హాస్పిటల్ నిర్వహణలో ఉత్తమమైన మార్గాలను అన్వేషించినందుకు గాను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు డాక్టర్ డిగ్రీని ప్రదానం చేశారు ప్రస్తుతం రైజింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు ఈ డిగ్రీ అందుకున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం తోటి అధ్యాపకులు, విద్యార్థులు స్నేహితులు అభినందించారు

## కొత్తపట్నం ఎస్సైకు సన్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎస్సై వేముల సుధాకర్‌ని స్టేషన్ సిబ్బందిని శనివారం స్థానిక ప్రజలు సన్మానించారు. మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొని మండల ప్రజానీకానికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అహర్నిశలు సేవ చేసినందుకుగాను సన్మానించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ఈ సుధీరు, బి వెంకటేష్, ఎస్, ఆదిత్య, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి వద్దు - అభివృద్ధే ముద్దు

### అవగాహన ర్యాలీలో ప్రొఫెసర్ మూర్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో అవినీతి సమాజ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారింది. తాజా అంతర్జాతీయ అవినీతి సూచిక ప్రకారం, భారత్ సుమారు 180 దేశాల్లో 93వ స్థానంలో ఉంది. ఇది దేశ పరిపాలనలో పారదర్శకత లోపాన్ని మరియు ప్రజల నమ్మకానికి దెబ్బతీసే అంశాన్ని స్పష్టంగా చూపిస్తుంది. విశిష్ట అతిథి విశ్వవిద్యాలయ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ ప్రతి పౌరుడు అవినీతి వ్యతిరేక పోరాటంలో భాగస్వామి కావాలి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏం. నిర్మల మణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ జి. రాజమోహన్, ప్రొఫెసర్ సోమశేఖర్, అధ్యాపక అధ్యాపకేతన సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం

సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని కోవి లంపాడు పంచాయతీ మిట్ట పాలెం యస్సీకాలనీలో చర్చి దగ్గర విద్యుత్ సమస్యను సర్పంచ్ ఖాదరబీ బుజ్జి పరిష్క రించారు. చర్చి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు చుట్టూ చెట్లు పెరిగి విద్యుత్ సరఫరాజు అంత రాయం కలుగుతున్నట్లు సమస్యను యస్సీకాలనీ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా విద్యుత్ అధికారులతో మాట్లాడి శనివారం జెసిబితో చెట్లు తొలగించి మరమ్మతులు చేపట్టి దెబ్బతిన్న విద్యుత్ వైరుకొత్తగా వేసి విద్యుత్తు సరఫరాకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, లైన్ మెన్ నారాయణ, స్థానికులు ఉన్నారు.



## నేడు రామతీర్థంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు

చీమకుర్తి, మేజరన్యూస్: రామతీర్థంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో 2వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు బ్రాహ్మణ అన్నదాన సత్రం నందు శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారికి సహస్రనామాలతో కుంకుమార్చన, అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాలు జరుగుతాయని, కావున బ్రాహ్మణ బంధువులు అందరూ సకుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని చీమకుర్తి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు నేలపట్ల రామకృష్ణ శాస్త్రి, కార్యదర్శి చీమకుర్తి కమల మోహన్ రావు, కార్యనిర్వాహకులు చదలవాక ప్రసాదరావు, రాచపూడి సీతాపతి రావు, అల్లూరి మనోజ్ కుమార్, పరాం కుశం శ్రీనివాసమూర్తి తదితరులు ఉన్నారు.

## చిలక ఏకాదశి ప్రత్యేక పూజాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: కార్తీక్ మాసం చిలుక ఏకాదశి సందర్భంగా మండలంలోని మాధవరం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గంగా పార్వతిసమేత నీలకంటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు బెల్లంకొండ శ్రీనివాస్ స్వామివారికి పంచామృతములతోటి అభిషేకం అనంతరం నీలకంటేశ్వర స్వామి వారి అలంకారం చేశారు అలాగే తూర్పు గంగవరం గ్రామంలో కోదండరామస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు సీతారాముల దీక్షితులు కోదండ రాములవారిని చిలుక ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. గంగవరం గ్రామ ప్రజలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జ్యోతులు వెలిగించారు. ఆలయ పూజారి వచ్చిన భక్తులకు స్వామి దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన రోళ్ళ శ్రీను

పొదిలి, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టమ్మకంగా 1వ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంను మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 1వ సచివాలయం నందు లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం బొద్దికూరపాడు గ్రామంలో మొంథా తుఫాను బాధితులకు పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందినటువంటి 25 ఎస్టీ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఒక కేజీ నూనె, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ ఉల్లిపాయలు , ఒక కేజీ బంగాళదుంపలు, ఒక కేజీ చక్కెర, 25 కేజీల బియ్యం, ఒక్కో వ్యక్తికి వెయ్యి రూపాయలు నగదు శనివారం సాయంత్రం అధికారులు, కూటమి నాయకులు బాధితులకు అం దజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు , నగదు అందజేయడం పట్ల బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పోలంరెడ్డి రమణారెడ్డి, సుబ్బారెడ్డి , కోటిరెడ్డి, వీర నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి , గుజ్జుల అంజిరెడ్డి, గోపాలరెడ్డి, బాలిరెడ్డి తదితర గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 4న మండల సర్వసభ్య సమావేశం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఈనెల 4వ తేదీన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి శనివారం తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

## పింఛన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటిఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుద్దంటి చంద్రమౌళి, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గుర్రం. వెంకటేశ్వర్లు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అవ్వరు,సాంబయ్య బాపట్ల పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ విస్సకోట జగదీష్ , కొప్పు. రంగారావు, బిట్రా. నరసయ్య, పంచాయతీ ఈవో పంచాయతీ స్టాఫ్ సచివాలయ ఉద్యోగస్తులు అందరూ ఈ పెన్షన్ కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది.

## ఇంటి పైకప్పు పడి.. తప్పిన ప్రమాదం



చీరాల, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం దాటికి ఇంటి పైకప్పు స్లాబ్ వర్షం దాటికి పూర్తిగా నానిపోయి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఊడిపోయి మంచంపై పడినప్పటికీ తుడిలో ప్రమాదం తప్పింది. ఘటన చీరాల మండలం విజయనగర్ కాలనీ గ్రామంలో శనివారం జరిగింది.ఆ ప్రాంతం గ్రామస్తులు ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు విజయనగర కాలనీ మూడవ లైన్ లో నివాసం ఉంటున్న తేళ్ళ సోమదాసు నిద్రిస్తున్న సమయంలో ఇంటి పైకప్పు ఊడి మంచం పై పడింది అన్నారు.అయితే ఆ సమయంలో సోమదాసు భార్య పిల్లలు నిద్రలేచి అప్పుడే బయటకు వచ్చారని తెల్లవారుజాము కావడంతో నిద్రపోతున్న సోమదాసు మంచం పైనే ఒక్కసారిగా స్లాబు ఊడి పడిందన్నారు. ఈ ప్రమాదంలో సోమదాసు కు స్వల్ప గాయాలాయాయని అయితే కుటుంబ సభ్యులు ఆపాటికే ఇంటి నుండి బయటకు రావడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పిందని వారు అంటున్నారు.ఏళ్ళ తరబడిన ఇల్లు కావటం ఆపై తుఫాను ప్రభావంతో వర్షం నీటికి నాని ప్రమాదం జరిగిందని వారు తెలిపారు.తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# పోలీసులను అభినందించిన ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల



బాపట్లజిల్లాలో మొంథా తుఫాన్ పరిస్థితులను జిల్లా లోని పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు మెరుగైన సేవలు అందించారని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్ల జిల్లాలో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి ప్రశంసలు వచ్చాయని ఎస్పీ తెలిపారు. సీఎం నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను అందుకున్న అద్దంకి పట్టణ సీఐ సుబ్బరాజును, రెండు వేరు వేరు ఘటనల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి 16 మందిని రక్షించిన పర్చూరు పోలీసులను, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని జిల్లా ఎస్పీ గారు శనివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసి రివార్డు ప్రకటించారు.బాపట్ల జిల్లా అద్దంకి మున్సిపాలిటీలో విధులు నిర్వహించే ముగ్గురు సిబ్బంది పట్టణ శివారులోని చెరువు మధ్యలో ఉన్న పంపు షెడ్ వద్ద విధులు నిర్వహించేందుకు వెళ్లి వరద ఉధృతిలో చిక్కుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ సుబ్బరాజు తక్షణమే రిస్క్యూ బృందాన్ని పంపగా, వారు కూడా ప్రమాదానికి గురయ్యారు. సీఐ వేగంగా స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి డ్రోన్ ద్వారా వారు ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకురావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో వారు చూపిన సమయస్ఫూర్తి, తెగువ గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "సైక్లోన్ మొంథా ఫైటర్" మెమెంటో, ప్రశంసా పత్రాన్ని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అందుకున్నారు. పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రవహిస్తున్న మొంది వాగు మొంథా తుఫాన్ కారణంగా అక్టోబర్ 29న ఎగువ నుండి వచ్చిన వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో, పర్చూరు గ్రామంలోని లారీ యూనియన్ కార్యాలయం సమీపంలో వాగు కట్ట దెబ్బతింది. ఫలితంగా సమీపంలోని ప్రార్థనా మందిరంలో ఉన్న 15 మంది వరద నీటిలో చిక్కుకుపోయారు. పర్చూరు ఎస్ఐ, సిబ్బంది, ఎస్‌డి ఆర్‌ఎఫ్ బృందం స్థానికుల సహకారంతో తాడుల ద్వారా వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. మరో ఘటనలో, పర్చూరు గ్రామానికి చెందిన షేక్ మున్న అనే వ్యక్తి అదే రోజు సాయంత్రం మొంది వాగులో ప్రమాదవశాత్తు పడిపోవడంతో, ఎస్ఐ మరియు బృందం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో డ్రోన్ సాయంతో శోధించగా వాగు మధ్యలో ముళ్ల చెట్టుకు ఇరుక్కుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించి అతనిని రక్షించారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి మొంది వాగు ఉధృతి ప్రవాహానికి ఎదురొడ్డి 16 మందిని రక్షించిన పర్చూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.వి. చౌదరి, పిఎస్ఐ పి. గోపి, ఏఎస్ఐలు ఎస్. సురేష్ రెడ్డి, పి.వి. సాంబశివరావు, కానిస్టేబుళ్లు ఐ. నాగూర్, ఎం. శివకృష్ణ, షేక్ బాషా, ఎం. వెంకటేశ్వర్లు, ఏఆర్ కానిస్టేబుల్ ఎన్. రమేష్ బాబు, హోం గార్డులు ఆర్. రవిశంకర్, అలాగే కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్‌కు చెందిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందంలోని హెడ్ కానిస్టేబుళ్లు పి. రవికుమార్, కె. పోశయ్య, సి.హెచ్. నరసింహా రావు, కానిస్టేబుళ్లు ఏ. కృష్ణారావు, డి. శంకర్, ఎస్. సుబ్రహ్మణ్యం, జి.అనీల్ కుమార్, డి.రమేష్, కె.కామరాజు లను జిల్లా ఎస్పీ గారు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న అద్దంకి సీఐ సుబ్బరాజును జిల్లా ఎస్పీ అభినందించారు.

## పొట్టి శ్రీరాములు పోరాటం స్ఫూర్తిదాయకం



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రజల ఆత్మ గౌరవం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయ కమని టీడీపీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. పీసీపల్లి మండలంలో పొట్టి శ్రీరాములు జన్మించడం కనిగిరి ప్రాంతానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపీ సీనియర్ నాయకులు వివి మనోహర్ (చిరంజీవి), రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి ,ఐవి నారాయణ,షేక్ జంషీర్ అహ్మద్,షేక్ షరీఫ్, కొలిపర్తి మారుతీ కుమార్, కొట్టే నాగ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జులు బుల్లా బాలబాబు, షేక్ రహమాన్, బి.సద్గురు మూర్తి, యువరాజ్, ఒలేటి చిన్న, కోట సురేష్, సత్యనారాయణ, షేక్ బరాయిమామం, రామ సుబ్బారెడ్డి, గుడిపాటి ఖాదర్, వెన్న శ్రీనివాసులు రెడ్డి, పచ్చవా శేఖర్, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, రీటా ఫయాజ్, మస్తాన్ బాబు, మిన్ను ముఖుందా, మూలే శ్రీనువాసులు రెడ్డి, నాజీముద్దీన్, షేక్ గయాజ్, ఇస్మాయిల్, కరణం అరుణమ్మ, చింతలపూడి తిరుపాలు, ఆలూరి ఆలిస్, షేక్ అహ్మద్, కెవిఎస్ గౌడ్, నీలిశెట్టి అంజయ్య, చిలక పాటి ప్రసాద్, లాల్ బాషా, నాగ పాతూరు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు నివాళులర్పిస్తున్న ఛైర్మన్ మించాల



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని మున్సి పల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరిం చుకుని స్థానిక మున్సిపల్ కార్యాల యంలో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్మన్ మంచాల సాంబశివరావు హాజరయ్యారు. ఛైర్మన్ ముం దుగా పొట్టి శ్రీరాములు చిత్రపటా నికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరా ములు తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన త్యాగం ఎప్పటికీ మరిచి పోలేనిది అన్నారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. హరిజ నోద్ధరణ, స్వాతంత్ర్య సమరంలో ఆయన చూపి న ధైర్యసాహసాలు, నిబద్ధతకు యువత ఆదర్శ ంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మం లో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులకు శిక్షలు పడే విధంగా పోలీస్ యంత్రాంగం పని చేయాలి

### ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: నేరం చేసిన వ్యక్తులకు న్యాయస్థానాలలో జైలు శిక్ష విధించబడితే బాధితులకు న్యాయం చేసినట్లే అవుతుందని, హత్యలు, పోక్సో, మహిళలపై జరిగిన అఘాయిత్యాలు, ఎన్‌డిపిఎస్ కేసులలో తప్పనిసరిగా నిందితులకు కోర్టులలో శిక్షలు పడే విధంగా కోర్ట్ కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది మరియు సంబంధిత పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, జిల్లాలోని సీఐలతో జైలు శిక్షల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి కోర్టు ట్రయల్ సమయంలో ఎదు



రయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని సమన్వయంతో అధిగమి ంచేందుకు అవ సరమైన అంశాలపై పోలీస్ అధికా రులు మరియు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కోర్ట్ కానిస్టేబుళ్లు సమన్లు అమలు చేయడం, వారెం ట్లు ఎగ్జిక్యూట్ చేయడం, కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయడం, కోర్టు వాయిదాలకు సాక్ష్యులను హాజరుపరచడం, వారికి నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడం వంటి అంశాలపై కీలక సూచనలు ఇచ్చారు. హత్యలు, మహిళలు, పిల్లలపై జరి గిన నేరాలు, ఎన్డిపిఎస్ వంటి ముఖ్యమైన కేసుల ట్రయల్ సమయంలో కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, సంబంధిత పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, నేరస్తులకు తగిన శిక్షలు పడేలా చూడాలని సూచించారు. కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసిన వెంటనే CC, PRC నంబర్లు తీసుకోవాలని, సమన్లు సకాలంలో సాక్షులకు అందజేయాలని, సాక్షులను సమయానికి కోర్టులో హాజరుపరచాలని, సంబంధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సత్సంబంధాలు కొనసాగించి ఆయా కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ పి.బాలమురళీకృష్ణ, ఎస్బీ సీఐ జి.నారాయణ, జిల్లాలోని సీఐలు, పిఎస్ఐలు, కోర్ట్ కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జన జాతీయ గౌరవ దివాస్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




బాపట్ల, జిల్లాలో గిరిజన ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జనజాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ప్రాంతాలను పర్యటిస్తామన్నారు. జిల్లాలో గిరిజనప్రజల సమస్యలను పరిశీలించడానికి చర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. భారతదేశం లో జన జాతీయగౌరవ దివాస్ కార్యక్రమాన్ని గిరిజన స్వాతంత్ర సమరయోధుడు బీర్సాముండా జయంతి సందర్భంగా నవంబర్ 1వ తేదీ నుండి 15 తేదీ వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దేశానికి స్వాతంత్ర వచ్చి 75 సంవత్సరా లు పూర్తి చేసుకు న్నందున గిరిజన స్వాతంత్ర సమర యోధులు బీర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాము ఘంటా దొర, గాము మల్లదొర బోనంగి పండుపడాల్, కుడుముల పెద్ద బయ్యన్న, హను మంతప్ప, కారం తమ్మనదొరలను స్మరించుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన సమస్యలపై బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటాలపై పోరాటాలు చేసి గిరిజన ప్రజలకు స్వాతంత్రాన్ని ఇచ్చారన్నారు. గిరిజన ప్రజల కష్టాలను తెలుసు కోవడానికి ప్రచారం మాధ్యమాలు లేని రోజుల్లో కొండ ప్రాంతాలకు వెళ్లి గిరిజన ప్రజలను చైతన్యం చేసి బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటా లుచేశారన్నారు. జిల్లాలో గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. గిరిజన ప్రజల పిల్లలు చదువుకోవాలని తద్వారా అభివృద్ధి చెందాలని ఉద్యోగ అవకాశాలు పొందాల ని ఆయన చెప్పారు. గిరిజన ప్రజలు పరిసరాల పరిశుభ్రత ను వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి మంచి ఆరోగ్యంగా జీవించాలని ఆయన కోరారు. ముందుగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం బీర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాముగం టదొర, గ్రాము మల్ల దొర, బోనంగి పండు పడాల్, కుడుముల పెద్ద బయ్యన్న, హనుమంతప్ప, కారం తమ్మన దొర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.ప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యా శాఖఅధికారి పురుషోత్తం,సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, వ్యవ సాయశాఖ ఏడి అన్నపూర్ణ, గిరిజన సంఘాల నాయకులు కె.ప్రసాదు, బి. వెంకటేశ్వర్లు, డి.రాముతదితరులు పాల్గొన్నారు.



## సీఎం చేతులమీదుగా మొంతా అవార్డు అందుకున్న డిఈ ఐ.ధనలక్ష్మి

బాపట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మొంతా తుఫాన్ అవార్డును అందుకున్న ఐ. ధనలక్ష్మి గతనెల 26 నుండి 29 వరకు జిల్లాలో మొంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో ఇరిగేషన్ డ్రైనేజీ కాల్వల ద్వారా నీటిని సముద్రం లోకి పంపించుటలో కనపరిచి ప్రతిభ ను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శనివారం వెలగపూడి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మొంతా తుఫాన్ అవార్డు అందుకున్న జలవనరుల శాఖ సబ్ డివిజన్ 3 కు చెంది డి ఈ ఈ ధనలక్ష్మి శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అభినందించారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని వేములుపాడు గ్రామంలో శివారుపొలాలో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడుల నిర్వహించిన హనుమంతునిపాడు ఎస్సై కె.నాగరాజు ఐదుగురిని పేకాటరాయలను పట్టుకొని రూ.2510లు నగదు స్వాధీనం చేసినట్లు ఎస్సై తెలియజేశారు. అనంతరం కేసు నమోదు చేసి కోర్టుకు పంపించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పామూరు సీఐగా మాకినేని శ్రీనివాసరావు బాధ్యతలు




పామూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో డిసిఆర్బి విభాగంలో విధులు నిర్వర్తించిన మాకినేని శ్రీనివాసరావు బదిలీపై పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పామూరు సీఐగా పనిచేసిన ఎం.బీమా నాయక్ గుంటూరు విఆర్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాకినేని శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమర్థవంతంగా నియంత్రణ చర్యలు చేపడతాంఅని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అణచిత పోస్టులు పెడితే ఎవ్వరినీ వదిలేది లేదని చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. గంజాయి, మాదక ద్రవ్యాల వాడకంపై పోలీసులు శూన్య సహన విధానాన్ని పాటిస్తారన్నారు. ఎక్కడైనా అక్రమ చట్టవ్యతిరేక చర్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## సెయింట్ మార్క్స్ చర్చిలో 40 అడుగుల సిలువ ఆవిష్కరణ



- చర్చ్‌లో ఆరాధన, హార్మనీ గార్డెన్ ప్రతిష్ట
- ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన పాస్టర్లు
- అత్యధిక సంఖ్యలో హాజరైన క్రైస్తవులు



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్ కాపౌండ్ లో మతోద్ధారణ పండుగ రిఫర్మేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భ ముగా యడం రవిశంకర్ కుటుంబం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన 40 అడుగుల ఎత్తులో ప్రత్యేకంగా తయారు చేసిన భారీ అద్భుతమైన సిలువను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ వేడుకలకు చీరాల చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో క్రైస్తవులు హాజరైయారు. ఈ నేపథ్యంలో చర్చి సంఘకాపరులు పిల్లి దేవదాసు, నాని బాబు, గిఫ్టీ లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రీస్తు ప్రేమ గూర్చి వాక్యం వివరించారు. ఆరాధన అనంతరం నూతన దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెయింట్ మార్క్స్ హార్మనీ గార్డెన్ సెయింట్ మార్క్స్ హార్మోనీ గార్డెన్ ప్రతిష్టా మహెూత్సవం నిర్వహించారు. కాగా గతంలో ఎన్నడూ లేని విధంగా నలభై అడుగుల ఎత్తు గల ప్రత్యేక సిలువ ఏర్పాటు చేయటం తో చర్చి కాంపౌండ్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నందన మారెళ్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకటవ తేదీనే పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. ఆర్థిక



సంక్షోభంలోను ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ,పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ఎమ్.చెంచిరెడ్డి, బాలు ఓబులు రెడ్డి, పచ్చవ రమేష్, గుదే రమణయ్య, నాగిరెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సీఐ శ్రీనివాసరావుకు ఘన స్వాగతం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మాకినేని శ్రీనివాసరావు శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్‌బాబు సీఐని స్వాగతిస్తూ ఆత్మీయతతో ఆకట్టుకున్నారు. అందమైన పచ్చని మొక్కను అందజేస్తూ మీ నాయకత్వంలో పామూరు పోలీసులు మరింత ప్రజాభిముఖంగా పనిచేస్తారు అని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తర్లుపాడులో పొట్టిశ్రీరాములు విగ్రహం వెలవెల



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుం టున్న వేళ, రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రకాశం జిల్లా తర్లుపాడు మండల కేంద్రంలో నిరాదరణకు గురైంది. తెలుగు రాష్ట్ర నిర్మాణానికి పునాది వేసి, నిరాహార దీక్షతో ప్రాణాలర్పించిన ఆ మహనీయుడికి ఆయన పేరు మీద ఉన్న పార్క్‌లోనే అవమానం జరిగింది. విగ్రహానికి పూలమాల కరువైందితర్లుపాడు బస్టాండ్ ఆవరణలోని శ్రీ పొట్టి శ్రీరాములు పార్క్‌లో ఆయన కాంస్య విగ్రహం నెలకొల్పబడి ఉంది. ప్రతిసంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు జిల్లా, మం డల స్థాయి నాయకులు, అధికారులు వచ్చి నివాళులు అర్పించడం ఆనవాయితీ. అయితే, ఈ సంవత్సరం పరిస్థితి అందుకు పూర్తిభిన్నంగాఉంది. రాష్ట్రఅవతరణ దినోత్సవం రోజు అయినప్పటికీ, విగ్రహానికిపూలమాలవేసిస్మరించుకునే నాథుడే కరువ య్యారు. రాష్ట్రం కోసంఅసువులుబాసినఆమహనీయుడి విగ్రహం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎలాంటి నివాళి లేకుండావెలవెలబో యింది. రాజకీయ నాయకులు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ... కనీసం ఒక్క సామాన్యపౌరుడుకూడాఅమరజీవి త్యాగాన్ని స్మరించు కోవడానికి ముందుకు రాకపోవడంస్థానికులను తీవ్రంగా కలచివేసింది. మహనీయుడిత్యాగాన్ని విస్మరించడంపైవిమర్శలు తెలుగువారి కోసం, ప్రత్యేకరాష్ట్ర సాధన కోసం 58 రోజుల సుదీర్ఘ నిరాహార దీక్ష చేసి అమ రుడైన పొట్టిశ్రీరాములుని, ఆయన పుణ్యమా అని ఏర్పడిన రాష్ట్రం దినోత్సవం నాడు విస్మరించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రాష్ట్ర ఉత్స వాలు, వేడుకలపై చూపేశ్రద్ధ, రాష్ట్రస్థాపనకు కారణమైన మహనీయు లస్మరణపై చూపకపోవడం బాధాకరమని మేధావులు, సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.